APTEL/2014/14090

# శ్రీ మణికంఠ

ఎడిటర్: పచ్చార్ల ఆంజినేయులు నాయుడు

అధ్యాత్మిక, సామాజిక త్రైమాసిక పత్రిక

| Valume : 2 | Issue : 3 | March - May - 2016 | Pages: 10 | Rs.6/- |
|---|---|---|---|---|
| సంపుటి : 2 | సంచిక : 3 | మార్చి - మే - 2016 | పేజీలు : 10 | వెల: 6/- |

## ఓడిసి (యం.కొత్తపల్లి) ఆలయంలో అయ్యప్పస్వామిని తాకుతున్న సూర్యకిరణాలు



అనంతపురం జిల్లా ఓడిసి చెరువు మండల సమీప యం.కొత్తపల్లి (స్వర్ణ వెండి బండపై) వెలసిన శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి ఆలయములో స్వామి వారిని జనవరి 14 నుండి (జ్యోతి దర్శనం) ఏప్రిల్ 14 వరకు సూర్య కిరణాలు తాకడంతో భక్తులు పారవశ్యంఅవుతున్నారు. ప్రతి రోజూ సూర్యుడు ఉదయిస్తూనే స్వామివారి పంచలోహ విగ్రహాన్ని కిరణాలు తాకడం విశేషం.

## భద్రాదికి ధీటుగా ఒంటిమిట్ట



వంద కోట్లతో కోదండరామాలయంలో వసతులు

రూ.20 కోట్లు కేటాయింపు

వివరాలు 3వ పేజీలో...

## శ్రీరామ వైభవము



మనందరి ఆత్మలకు మూలం ఆ పరమాతమ్మ. సృష్టిలో అధర్మం ప్రబలినప్పుడు దానిని పోగొట్టి, ధర్మాన్ని స్థాపించడానికి ఆ పరమాత్ముడు శ్రీరామావతారం ఎత్తాడు. సామాన్య మానవులకు దర్శనం ఇవ్వటానికి దివ్యమంగళమూర్తిని, దివ్యనామాన్ని వదలివెళ్లాడు. ఆ రూపాన్నే మనం ఇప్పుతి ప్రతి రోజూ ఆరాధిస్తూ ఉంటాం.

వివరాలు 2వ పేజీలో...

నమో నారశింహా....

## బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలు ...



మార్చి 17 నుండి మార్చి 31వరకు బ్రహ్మోత్సవాలు

వివరాలు 5,6 పేజీలలో...

## కోదండరామా ... కళ్యాణరామా !

కడప నుంచి తిరుపతికి వెళ్లే ప్రధానమార్గంలో కడపకు 24 కి.మీ. దూరంలో మండల కేంద్రం ఉంది. ఈ గ్రామం త్రేతాయుగం నాటిదని స్థలపురానం వివరిస్తోంది. ఒకే శిలలో సీతారామలక్ష్మణులు చెక్కబడి ఉండడంతో ఒంటిమిట్టకు ఏకశిలానగరంగా పేరు వచ్చింది. ఆంజనేయుడు లేని రామాలయంగా ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయం దేశంలోనే పేరు గాంచింది. సుదీర్ఘచరిత్ర, అపురూపమైన శిల్పసంపద, ఆసక్తి గొలిపే స్థలపురాణం ఈ ఆలయాన్ని సమున్నత స్థానంలో నిలబెట్టుతున్నాయి. ఒక కథనం ప్రకారం ఈ ఆలయంలోని ప్రధాన శిలామూర్తులను జాంబవంతుడు ప్రతిష్టించినట్లు చెబుతారు. మరోకథనం ప్రకారం విజయనగర సామ్రాజ్యంలో ఉదయగిరి పాలనాబాధ్యతలను చూస్తూ ఉండిన కంపరాయలు ఒకసారి ఒంటిమిట్ట ప్రాంతానికి పర్యటనకు వచ్చాడు. స్థానిక బోయనాయకులైన ఒంటెడు, మిట్టెడు కంపరాయలుకు స్వాగతం పలికారు. రామలక్ష్మణ తీర్ధాలుగా పిలిచే నీటిబుగ్గలను, మిట్టపై జాంబవంతుడు ప్రతిష్టించిన కోదండరామ, సీతలక్ష్మణ విగ్రహాలను బోయనాయకులు, కంపరాయలకు చూపెట్టారు. వీటిని చూసిన కంపరాయలు విగ్రహాలు ఉన్న ప్రదేశంలో గుడిని నిర్మించాలని, నీటి వసతి కోసం చెరువును త్రవ్వించాలని నిర్ణయిస్తాడు. అయితే కాశీ నుంచి రామేశ్వరం వెళుతున్న బుక్కరాయలు గోదావరి తీరంలో తమకు లభించిన ఏకశిలా విగ్రహాలను ఒంటిమిట్టలో ప్రతిష్టించారని ఒంటిమిట్ట కైఫీయత్ ద్వారా తెలుస్తోంది.

వార్త 3వ పేజీలో...

## రాముడి జీవితాన్నే మార్చిన అరుపు

వార్త 2వ పేజీలో...

ఏప్రిల్ 8న

శ్రీదుర్ముఖినామ సంవత్సర ప్రారంభం

## నవ్యత్వానికి నాంది 'ఉగాది'

వార్త 4వ పేజీలో...

## నాటి అమరావతి నేటి "అమడగూరు"

వార్త 6వ పేజీలో...

## లోకరక్షకుడు క్రీస్తు

మార్చి 25న గుడ్‌ఫ్రైడే

మార్చి 27న ఈస్టర్ వేడుకలకు

ప్రార్థనా మందిరాలు ముస్తాబు



వార్త 7వ పేజీలో...

## వేమన శతకాలు 'ఆణిముత్యాలు'



వార్త 7వ పేజీలో...

## ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి



1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనం ఎలాంటి జీవనం గడపాలి ? మన పౌరులకు ఎలాంటి హక్కులు, బాధ్యతులు ఉండాలి. మనలను మనం ఎలా పరిపాలించు కోవాలి?వీటికి సంబంధించిన అన్ని విష యాలను ఒక పుస్తకరూపంలో రాసుకోవాలని భావించారు. ఇందుకోసం అనేక మార్లు సమావేశమై, సుదీర్ఘంగా చర్చించారు. ఇందు కుగాను కొంత మంది మేధావులచే రాజ్యాంగ రచనా కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీకి ఛైర్మెన్‌గా డాక్టర్ భీమ్‌రావు బాబాసాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ఈ కమిటీ ప్రపంచం లోనివివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి అతి గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రూపొందిం చింది.ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకొని ఘనంగా నివాళులు అర్పించి, ఆయన ఆశ యాలు కొనసాగాలని ఆశిద్దాం.

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సావానికి విచ్చేయు అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం

అమ్మఒడి ప్లే స్కూల్

AMMAODI
కనిపించే దేవత అమ్మ

చిరుప్రాయంనుంచే మీ చిన్నారులలో దాగివున్న అపారమైన ప్రతిభాపాటవాలను గుర్తించి, వాటిని మెరుగుపరుచుటకు తగిన వాతావరణాన్ని కల్పిస్తూ భావిభారత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేర్చాలనే లక్ష్యంగా ప్రారంభించినదే మా, మీ అమ్మ ఒడి ప్లే స్కూల్.
ప్లే క్లాసెస్, నర్సరీ, ఎల్.కే.జి., ప్రీ యు.కే.జి., యు.కె.జి., 1వ తరగతి వరకు పూర్తిస్థాయి ప్లే మెటీరియల్స్ & యాక్టివిటి బేస్డ్ పాఠాలతో మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడమే మా ధ్యేయం.

పాత అమ్మస్కూల్ ప్రక్కన,
దేవళం బజార్, కదిరి.
కరస్పాండెంట్:
అమ్మఒడి ప్లేస్కూల్

# శ్రీరామ వైభవము

మన దేశంలో రామాలయంలేని ప్రాంతం లేదంటే అతిశయోక్తి కాదు. అలాంటి రామాలయాలను ఎలా నిర్మించాలి? రాముడి విగ్రహాలు ఎలా ఉండాలనే విషయం – విష్ణుధర్మోత్తరంలో ఉంది.

**"రామో దాశరథ కార్యో రాజలక్షణలషిత :**
**భరతో లక్ష్మణశ్చైవ శతృఘ్నశ్చ మహాయశా:**
**తదైవ సర్వేకర్తవ్యా: కిస్తు మౌలి వివర్జితా:**

అంటే రామాలయంలో రాముని విగ్రహాన్ని రాజలక్షణాలతో ఉన్నట్లు నిర్మాణం చేయాలి. అలాంటి లక్షణాలతోనే భరత, లక్ష్మణ, శత్రఘ్నులను కూడా శిల్పంగా చేయాలి. అయితే శ్రీరాముని శిరస్సులపై కిరీటం ఉండునట్లు భరతుడు మొదలగు వారి శిల్పాలకు కిరీటం ఉండకూడదు. ఆంజనేయుని శిరస్సుకు కూడా కిరీటం ఉండకూడదు. అయితే ఆయనే ముఖ్యదేవతైన ఆలయంలో ఆంజనేయుడికి కిరీటం ఉండవచ్చు. వీటితో పాటుగా–ప్రతి సంవత్సరం శ్రీరామనవమి నాడు సీతారామ కల్యాణోత్సవం వైభవంగా జరపడం అనేది ముఖ్య ధర్మమని శాస్త్రం చెప్పింది. అయితే శ్రీరాముడిని ఎలా దర్శించుకోవాలనే సంశయం కలుగుతుంది. దేహోదేవాలయం: ప్రోక్త: అనిశ్రతి – అంటే రాముడిని మన దేహమనే దేవాలయంలో ఉన్న ఆత్మారాముడిని దర్శించుకోవాలి. దేహంలో దర్శించుకోవటమనే విషయాన్ని – రామ రహస్య ఉపనిషత్‌లో

**అకారక్షర సంభూత సౌమిత్రి : విశ్వభావన :**
**ఉకారాక్షర సంభూత శ్శత్రుఘ్న: తైజస: స్మృత:**
**ప్రాజ్ఞాత్మకస్తు భరతో మకారక్షర సంభవ:**
**అర్తమాత్రాత్మకోరామో బ్రహ్మానందైక విగ్రహ:**

అని చెబుతారు. ఓంకారములో 'అ'కార, 'ఉ'కార, 'మ' కారమును అక్షరాలుంటాయి. 'అ' కారముతో చెప్పబడినది. మన మెలుకువ ఉపాధిగల విశ్వుడే లక్ష్మణుడని 'ఉ' కారముతో చెప్పబడినది మన కలలకు ఉపాధిగల తేజస్సుడే శత్రుఘ్నుడని, 'మ' కారముతో చెప్పబడినది మన గాఢనిద్రకు ఉపాధిగా గల ప్రాజ్ఞుడే భరతుడని, ఈ మూడు కలిసిన ఓంకారమే బ్రహ్మానంద రూపుడైన శ్రీరామచంద్రుడని ఈ శ్లోకార్థం.

**జీవితమే రామాయణం...**

రామాయణం మానవ జీవితం నుంచి పుట్టినదే. మన పూర్వీకులు – మనదేహాన్ని – 'అష్టాచక్రా నవద్వారా దేవానం పుర యోధ్యా తస్యాగేం హిరణ్మయ:కోశ:' అని నిర్వచించారు. అంటే ఎనిమిది చక్రాలతో తొమ్మిది రంధ్రాలతో కూడిన దేవతల పురమైన ఈ శరీయమే అయోధ్య అని అర్థం. ఆ అయోధ్యకు అధిపతి ఆత్మారాముడు. అంటే ఆ ఆత్మారాముడిని ప్రతి వ్యక్తి తమ హృదయములోనే దర్శించుకోవచ్చు. ఇప్పటి దాకా మనం రాముడి గురించి చెప్పుకున్నాం.

సీత గురించి చెప్పుకోకపోతే – రాముడు పూర్తి కాదు. సీత గురించి ఆధ్యాత్మ రామాయణంలో

**రామం విద్దిపరం బ్రహ్మ సచ్చిదానందమద్వయం**
**మాం విద్ధి మూల ప్రకృతిం సర్గస్థిత్యస్త కారిణమ్**

అని చెబుతారు. అంటే సచ్చిదానంద స్వరూపుడైన పరబ్రహ్మయే రాముడు. సృష్టిస్థితి లయకారిణి అయిన మాయారూపిణే సీత. అందువలన పరమాత్ముని ఆశ్రయించిన శుద్ధ సాత్త్విక ప్రకృతియే అతని సన్నిధిలో సత్త్వ రాజస, తామస సృష్టిని చేస్తున్నది. అయితే మన భక్తి చేత శాంతి వృత్తితో కూడిన మనస్సు మంచి కర్మలు, ధ్యానం చేత శుద్ధ సాత్త్విక ప్రకృతిగా దర్శనమిస్తుంది. ఈ శక్తికే శాంతి అని పేరు. ఈ శాంతి వృత్తియే సీత, అంటే పరమాత్మ వైపు తిరిగిరి మనస్సే శుద్ధ సాత్త్విక ప్రకృతి. అదే శాంతి అనే సీత. ఆమే మోక్షరూపిణి.

**ఉపసంహారం:**

శ్రీరామనవమి అంటే శ్రీరాముడు అవతరించిన శుభదినం. అయితే ఆ రోజు కల్యాణం ఎందుకు చేస్తాం ? అనే ప్రశ్న కొందరిలో కలుగుతూ వుంటుంది. భగవంతుడికి కల్యాణము అంటే అది లోక కల్యాణం.పరమాత్మ అనే చైతన్యము, ఆధ్యాత్మిక ఆది దైవిక ఆదిభౌతికమనే ఈ విశ్వముతో కూడిన ప్రకృతిల వల్ల ఈ ప్రపంచం పుట్టింది. దానిని ప్రతీకగా ఈ కల్యానాన్ని జరుపుతారు. సీతారామ కల్యాణోత్సవం దేవాలయాలలోనే గాక మన హృదయంలో కూడా జరగాలి. బయట గ్రామాల్లోను, పల్లెల్లోను, పట్టణాల్లోను జరగాలి. అలా జరిగితే కులభేదం లేని, వర్గపోరు లేని, మత ఆవేశం లేని జాతిఅభిమానంలేని పరమాత్మ మనందిరికి సొత్తుగా నిలిచిపోతాడు.

**– శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు**

## రాముడి జీవితాన్నే మార్చిన అరుపు



మనం దైనందిన జీవితంలో ఎన్నో విషయాలు మాట్లాడుతూ వుంటాము. ఎన్నో సార్లు ఎంతో మందితో తెలిసి తెలియక తప్పుడు పదాలు ఉపయోగిస్తుంటాం. దాని ఫలితాలను మనం స్వయంగా అనుభవించినప్పుడు తప్ప మిగతా సమయంలో వాటిని మనం పట్టించుకోం. ఆ మాటలు ఎదుటివారిని ఎంత ఇబ్బంది పెట్టాయో ఆలోచించం. అలా మాట్లాడేస్తూనే వుంటాం. నోటికి వచ్చిన అబద్ధం చెబుతూ వుంటాం. రామాయణం కథలో మారీచుడి అరిచిన ఒక్క అబద్ధపు అరుపు రాముడి జీవితాన్ని మార్చేసింది. ఎన్నో బాధలు.. ఎన్నెన్నో కష్టాలు అనుభవించాడు.

సీతను అపహరించికు తీసుకురమ్మని రావణాసు రుడు మారీచుడికి చెబుతాడు. సీతను తీసుకురాక పోతే నీ ప్రాణాలు నా చేతిలోనే పోతాయి అంటాడు. అది విన్న మారీచుడు మనసులో 'రావణుడి మాట వింటే రాముడు చేతిలో చస్తాను. వినకపోతే రావణుడి చేతిలో చస్తాను. నేను ఎలాగూ చావడం తప్పదన్నప్పుడు రావణాసురుడి చేతిలో చచ్చే కంటే పుణ్యాత్ముడు అయిన రాముడి చేతిలో చావడం ఎంతో మంచిది. నాకు మోక్షాన్ని ప్రసాదిస్తుంది ' అనుకుని రావణుడు చెప్పినట్లు మారీచుడు సీత, రాముడు, లక్ష్మణుడు ఉన్న పర్ణశాల దగ్గరకు వెళతాడు. బంగారు జింక వేషం వేసుకుని అక్కడ తిరుగుతూ వుంటాడు. సీతారములు ఆ జింకను చూస్తారు. దాని అందానికి సీతారాములు ముగ్ధుల వుతారు. సీత ఆ జింక తనకు కావాలని అడుగుతుంది. అది ప్రాణాలతో కానీ, ప్రాణాలు లేకుండా కానీ నకు కావాలని కోరుతుంది. ఆ మాటలు లక్ష్మణుడు వింటాడు. జింకను చూస్తాడు. అది మాయలేడి అని గమనించి అన్న గారికి చెబుతాడు. అది ఖచ్చితంగా మారీచుని మాయే అని చెబుతాడు.

లక్ష్మణుడి మాటలు విన్న సీతకు కోపం వస్తుంది. రాముడు తమ్ముడి మాటలు లక్ష్యపెట్టక సీతపై వున్న ప్రేమానురాగాలతో ఆ బంగారు జింకను తీసుకువస్తానని బయలుదేరతాడు. ఆ జింక తన మాయలచేత రాముడిని సీత, లక్ష్మణులు వున్న ప్రదేశానికి దూరంగా తీసుకెళుతుంది. ఎంత సేపటికి ఆ మాయల జింక రాముడికి దొరకదు. సహనం కోల్పోయిన రాముడు జింక గుండె ల్లోకి బాణాన్ని వదులుతాడు. ఆ బాణం దెబ్బకు జింక ప్రాణాలు వదిలింది. కాని నోరుమూసుకుని మౌనంగా ప్రాణం విడిచిపెట్టలేదు. 'హా! సీతా! హా లక్ష్మణా! అని బిగ్గరగా అరుస్తుంది.

ఆ అరుపు రాముడి జీవితాన్ని ఒక మలుపు తిప్పింది. సీతాపహరణం జరిగింది. సీతకు కష్టాలు తీసుకువచ్చింది. రాముడికి దు:ఖాన్ని కలిగించింది. రామునికి హనుమంతునితో, సుగ్రీవునితో మైత్రి కనిపించింది. వాలిని హతమార్చింది. జటాయువునకు మోక్షం కలిగించింది. లంకను తగల బెట్టింది. రామ రావణ యుద్ధం జరిగింది. రావణుణ్ణి రాముడి చేతుల్లో చంపించింది. సీతారాముల కలయిక జరిగింది. శ్రీరామ పట్టాభిషేకం జరిపించింది. రెండే రెండు పదాలు మారీ చుడు తప్పుగా ఉచ్చరించడం వల్ల దాని వలన సీతారాములు ఎన్నో కష్టాలను అనుభవించవలసి వచ్చింది. ' హా! సీతా! హా లక్ష్మణా!' అన్న మాటలు వినగానే సీత మనస్సు ఒక్కసారిగా విలవిలలాడి పోయింది. రాముడికి ఏదో ప్రమాదం జరిగిందని అను మానించింది. లక్ష్మణుడిని వెళ్లి చూసి రమ్మని అడిగింది. అ అరుపు రాముడివి కావు. ఆ మాయల మారి మారీచుడివి అని సీతకు లక్ష్మణుడు నచ్చచెప్పే ప్రయత్నం చేశాడు. రాముడు పరాక్రమవంతుడు, బుద్ధిమంతుడు, ధైర్యశాఇ. ఇంద్రునితో సమానంగా యుద్ధం చేయగలి గినవాడు. అతనికి ఎటువంటి ఆపద కలగదు అని లక్ష్మణుడు సీతకు చెప్పాడు. సీత ఆ మాటలు చెప్పిన పెట్టలేదు. పైగా లక్ష్మణుని నిందించడం మొదలు పెట్టింది.

**– పచ్చార్ల ఆంజినేయులు నాయుడు**

## వారి నాదస్వరమే రామయ్యకు మేల్కొలుపు
## సీతారామచంద్రస్వామి సేవలో తరిస్తున్న ముస్లింలు



నిత్యం భద్రాది రామయ్య వీరి నాదస్వరంతోనే మేల్కొంటాడు. వీరి తియ్యని 'నాదస్వరంతో రామాలయ ప్రాంగణం పరవశించిపోతుంది. మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ ముస్లింలు... కౌసల్యా, సుప్రజా, రామ... అని వేకువ జామున వినిపించే సుప్రభాత సేవ నుంచి రాత్రి నిర్వహించే పవళింపు సేవ వరకు వీరు రామయ్య సన్నిధిలోనే గడుపుతారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో దశాబ్ధాల కాలంగా ఇద్దరు ముస్లిం లు మంగళవాయిద్య బృందంలో నాదస్వరం (సన్నాయి), తాళం వాయించే కళాకారులుగా విధులు నిర్వహిస్తున్నారు. నల్గొండ జిల్లా మటం పల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన షేక్ మౌలాసాహెబ్ 2000 సంవత్సరం నుంచి భద్రాది రామాలయంలో నాదస్వర కళాకారుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన తన తాతగారైన పల్నాడు నాదస్వర విద్వాంసులు హుస్సేన్ వద్ద నాదస్వర వాయిద్యం నేర్చుకున్నాడు. మొదట్లో రామాలయంలో ప్రతి ఏటా జరిగే శ్రీరామనవమి, ముక్కోటి ఉత్సవాలకు మౌలాసాహెబ్‌ను పిలిపిం చేవారు. ఈ క్రమంలో 2000 సంవత్సరం నుంచి దేవస్థానం ఆస్థాన నాదస్వర కళాకారుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇతని పెద్ద కుమారుడు బాషా కూడా భద్రాద్రి ఆలయంలోనే పనిచేస్తున్నాడు. హిందూ సాంప్రదాయం ప్రకారం ఉదయం దీపారాధన చేసి రామయ్య సేవకు ఉపక్రమించటం మౌలాసాహెబ్‌కు నిత్యకృత్యమైంది. దేవస్థానంలో జరిగే అన్ని పూజా కార్యక్రమాల్లోనూ పాల్గొంటాడు. అయితే రంజాన్, బక్రీద్ పండుగల సమయంలో మసీద్‌లకు వెళ్లి నమాజు చేస్తాడు. రామయ్య దయ వల్లే తన కుటుంబం సంతోషంగా ఉందని, జీవితాంతం రాములోరి సేవలోనే తరిస్తానని ఆనందంగా చెపుతున్నాడు.

కృష్ణా జిల్లా తిరుపూరు మండలం గోనవీడుకు చెందిన షేక్ కాశిం బాబు కూడా సంగీత విద్వాంసుల కుటుంబానికి చెందిన వారే. ఈయన తండ్రి హసన్‌సాహెబ్ 1953 నుంచి భద్రాది సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే ఉత్సవాలలో నాదస్వర విద్వాంసులుగా సేవలందించారు. అయితే తన చిన్నప్పుడే సంగీతం నేర్చుకున్న కాశిం బాబు కూడా ఉత్సవాల సమయంలో రామయ్య సేవలో తరించేవాడు. 2000 సంవత్సరం నుంచి ఇక్కడే మంగళ వాయిద్య బృందంలో పనిచేస్తున్నాడు. ఈయన నాదస్వరంతో పాటు, తాళం వాయించటంలోనూ దిట్ట, కుల, మత బేధం లేదని, మనసు స్వచ్ఛంగా ఉంటే ఏ దేవుడైనా చల్లగా చూస్తాడని, తాము రామయ్య సన్నిధిలో హాయిగా బతుకుతున్నామని చెపుతున్నారు.

**– శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు**


స్వాగతం... సుస్వాగతం...

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సావానికి
విచ్చేయు అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం


శ్రీ దుర్ముఖినామ తెలుగు
నూతన సంవత్సరాది 'ఉగాది',
మరియు 'శ్రీరామనవమి',
గుడ్‌ఫ్రైడే పర్వదిన శుభాకాంక్షలు...
అత్తార్ చాంద్‌బాష,
ఎమ్మెల్యే, కదిరి


స్వాగతం... సుస్వాగతం...

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సావానికి
విచ్చేయు అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం
శ్రీదుర్ముఖినామ తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది',
మరియు 'శ్రీరామనవమి', గుడ్‌ఫ్రైడే పర్వదిన శుభాకాంక్షలు


అబ్జుకుంటి రాజశేఖర్‌రెడ్డి,
మునిసిపల్ కౌన్సిలర్, కదిరి.

# భద్రాదికి ధీటుగా ఒంటిమిట్ట



కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయాన్ని భద్రాద్రి రామాలయానికి ధీటుగా అభివృద్ధి చేయాలని టీటీడీ నిర్ణయించింది. భక్తులకు వసతులు కల్పించేందుకు రూ. వంద కోట్లు ఖర్చు చేయాలని తీర్మానించింది. తొలివిడతగా రూ. 20 కోట్లు కేటాయించింది. ఒంటిమిట్టలోని కోనేరు ఆధునికీకరణకూ చర్యల చేపట్టనుంది. ఈ మేరకు తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా బ్యాంకులో ఉన్న శ్రీవారి బంగారాన్ని ఏ డిపాజిట్ స్కీమ్ మంచిదైతే దానిలోకి మార్చేందుకు అభ్యంతరం లేదని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా వివరాలను ధర్మకర్తల మండలి ఛైర్మెన్ చదలవాడ కృష్ణమూర్తి, ఈవో సాంబశివరావు వివరించారు.

- నెల్లూరు జిల్లా నాయుడుపేట సమీపంలోని తుమ్మూరులో శ్రీ కరియామాణిక్యస్వామి, శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని టీటీడీ పరిధిలోకి తీసుకుంటారు. స్విమ్స్‌లో మాలిక్యులర్ బయాలజీ పరిశోధనశాల ఏర్పాటుకు రూ. 6.03 కోట్లు మంజూరు, తిరుపతిలోని కోదండరామ స్వామి సత్రం అభివృద్ధికి రూ. 3.92 కోట్లు, గోవిందరాజ స్వామి సత్రం అభివృద్ధికి రూ.3.67 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు.
- కడప జిల్లా దేవునికడపలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కొత్త సత్రం నిర్మాణానికి రూ. 5 కోట్లు విడుదలకు నిర్ణయం. విజయనగరం జిల్లా కొత్తవలసలో టీటీడీ కల్యానమండపం నిర్మాణానికి రూ. 1.25 కోట్ల మంజూరు. ఖమ్మం జిల్లా కందుకూరులోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి రూ. 25 లక్షల కేటాయింపు.



2015-16లో మిగిలిన 9 నెలలకు గాను ఔషధాల కొనుగోలుకు టీటీడీ వైద్య విభాగా నికి రూ.3.67 కోట్లు మంజూరు. 15.30 లక్షల కిలోల సోనామసూరి బియ్యం కొనుగోలుకు రూ. 5.89 కోట్లు మంజూరు. శ్రీవారి సేవా సెల్ ఏర్పా టుకు ఆమోదం.

- టీటీడీలో రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 12,200, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 6,100 చొప్పున బ్రహ్మోత్సవ బహుమానం, ధర్మపరిరక్షణకు ట్రస్టుకు ప్రభుత్వం రూ. 50 లక్షలు కేటాయించగా, టీటీడీ తరపున మరో రూ.50 లక్షలు మంజూరు.

**- శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు**

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### వేడుకల్లో దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

శ్రీమణికంట, ఓ.డి.చెరువు

2015 డిసెంబరు 25న, ఓ.డి.చెరువు మండలంలోని ఓ.డి.చె రువు, కొండకమర్ల, డబురువారిపల్లి, చౌడంపల్లి, నవాబుకోట, గాజుకుంటపల్లి, తంగేడుకుంట, మిట్టపల్లి గ్రామాల్లో క్రిస్టియన్లు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో చర్చి లు సుందరంగా ముస్తాబు చేశారు. ఓడీసీ సీఐఅండ్‌జీ చర్చికి వైఎస్సార్ సీపీ పుట్టపర్తి నియో జకవర్గ సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వెళ్లి క్రిస్టయన్లకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చర్చిలో పాస్టర్ జయానంద, ఆల్‌ఫ్రెడ్, రాజశేఖర్, సుగుణమ్మ దుద్దుకుంటను పూలమాలతో సత్కరి ంచి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతే ఏసు ప్రభువు ఆశీ స్సులు అందరికి కోరుతున్నామన్నారు. కొండక మర్లలో పాస్టర్ మృత్యుంజయరావు, డబురువారి పల్లిలో పాస్టర్ లక్ష్మన్న బైబిల్ వచనాలను చదివి వినిపించారు. అనంతరం పేదలకు డబ్బు దానం చేశారు. కార్యక్రమంలో బాలరాజు, సుగుణమ్మ, సునీల్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

- కొత్తపల్లి శివయ్య, పుట్టపర్తి ప్రతినిధి

# కోదండరామా ... కళ్యాణరామా !

తిరుమలకు వెళ్లే భక్తులు ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామా లయాన్ని దర్శించి వెళ్లడం ఆనాదిగా జరుగుతోంది. ఎత్తైన గోపురాలు, విశాలమైన ఆలయ ప్రాంగనం, సుందరమైన మండపాలు, విజయనగర సామ్రాజ్య వైభవాన్ని తెలిపే రమణీయ శిల్పసంపద పర్యాటకులకు కనువిందు చేస్తుంది. దేవాలయ ముఖమండపంలో రామాయణ, భారత, భాగవతాలలోని వివిధ ఘట్టాలను కనులకు కట్టే శిల్పాలున్నాయి. ఆలయ ద్వారపాలకులుగా జయవిజయుల శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ఒంటిమిట్టకు సంబంధించి మరికొన్ని గాథలు కూడా ప్రచారంలో ఉన్నాయి. త్రేతాయుగంలో ఒంటిమిట్ట ప్రాంతం ప్రశాంతమైన ప్రకృతి రమణీయకతతో అలరారుతుండేది. పచ్చటి అడవి, సెలయేళ్లతో మునుల తపోవనంగా విలసిల్లే ఈ ప్రాంతంలో మృకండు మహర్షి, శృంగి మహర్షులు ఒక మహత్తరమైన యాగాన్ని తలపెట్టగా రాక్షసులు దానికి ఆటంకాలు కల్పిస్తూ ఉండేవారు. ఆ మునుల ప్రార్థన మేరకు శ్రీరాముడు కోదండం, అంబుపొది, పిడిబాకులతో వచ్చి య యాగరక్షణ గావించాడట. అందువల్లనే











ఒంటిమిట్ట రాముడికి కోదండ రాముడని పేరు వచ్చింది.

ఒంటిమిట్ట దేవాలయంలోని గర్భగుడిలో ఆంజనేయస్వామి మనకు దర్శనమీయడు. ఎందుకంటే ఆంజనేయునికన్నా జాంబవంతుడు వయసులో పెద్దవాడు కావడం వల్ల శ్రీరామునికి ఆంజనేయుడు తారసపడకముందే జాంబవంతుడు సీతారామలక్ష్మణుల విగ్రహాలను ప్రతిష్టించారని, అందువల్లే సీతారామలక్ష్మణ సమేతంగా ఆంజనేయస్వామి విగ్రహం చెక్కలేదని చెబుతారు. అయితే ఆ తర్వాత కట్టించిన సంజీవరాయ దేవాయలంలో ఆంజనేయస్వామిని ప్రతిష్టించారు. ప్రస్తుతం ఒంటిమిట్ట క్షేత్రపాలకుడుగా శ్రీ సంజీవరాయస్వామి పూజలందుకుంటున్నాడు.

ఆధ్యాత్మిక సాహితీ సృజన కేంద్రం : శ్రీ బమ్మెర పోతనామాత్యుడు ఒంటిమిట్ట కేంద్రంగా భాగవత రచన చేసి, ఆ కావ్యాన్ని ఒంటిమిట్ట కోదండ రామునికే అంకితం ఇచ్చాడట. అందుకే ఒంటిమిట్ట ఆలయంలో పోతన విగ్రహం కూడా ఉంది. అలాగే అష్టదిగ్గజాలలో ఒకరైన రామభద్రకవి, ఆంధ్రవాల్మీకిగా పేరు పొందిన వావిలికొలను సుబ్బారావు ఒంటిమిట్ట వాసులే.

ఇక్కడ కల్యానం... చతుర్దశి నాటి రాత్రి

భద్రాచలంలో శ్రీరామ నవమి రోజున పగటిపూట కల్యానం నిర్వహిస్తే ఒంటిమిట్టలో నవమి తర్వాత 6 రోజులకు... అదే రాత్రిసమయంలో కల్యానం నిర్వహిస్తారు. దీని వెనుక ఒక పౌరాణిక గాథ ఉంది.

దేవదానవులు క్షీరసాగర మథనం చేసే సమయంలో గరళం, అమృతం, కల్పవృక్షం, లక్ష్మీదేవి, చంద్రుడు ఉద్భవిస్తారు. శ్రీలక్ష్మీదేవిని శ్రీమహావిష్ణువు చేపట్టి తన వక్షస్థలంపై స్థానమిస్తాడు. చంద్రుడు కూడా తనను కరుణించమని శ్రీమహావిష్ణువుని వేడుకుంటాడు. దాంతో తాను త్రేతాయుగంలో శ్రీరాముడి అవతారం ఎత్తినపుడు తన పేరులో చంద్రుని పేరు వచ్చేలా శ్రీరామచంద్రుడిలా నిలబెడతానని, తన కల్యానం చూసే అవకాశం కల్పిస్తానని శ్రీ మహావిష్ణువు వరం ఇచ్చాడట. ఈ మేరకు ఒంటిమిట్టలో రాత్రి పూట కల్యానం జరుగుతోంది. ఇది విజయనగర చక్రవర్తుల కాలం నుంచి ఆచారంగా వస్తోంది.

**కొందడరాముడి బ్రహ్మోత్సవ కార్యక్రమ వివరాలు**

ఏప్రిల్ 14వ తేదీన వ్యాసాభిషేకం,
అదే రోజు రాత్రి అంకురార్పణ కార్యక్రమం
15వ తేదీన శ్రీరామనవమిని పురస్కరించుకుని
ధ్వజారోహణం, శ్రీరామజయంతి, పోతన జయంతి,
శేషవాహనం కార్యక్రమాలు జరుగుతాయి
16వ తేదీన వేణుగానాలంకారం,
రాత్రి హంసవాహనం,
17వ తేదీన వటపత్రసాయి అలంకారం,
సింహవాహనం
18వ తేదీన నవనీత కృష్ణాలంకారం, హనుమత్సేవ
19వ తేదీన మోహినీసేవ, గరుడసేవ,
20వ తేదీన శివధనుర్భంగాలంకారం,
రాత్రిపూట కాంత కోరిక, ఎదుర్కోలు,
కల్యాణోత్సవం, గజవాహనోత్సవం,
21వ తేదీన రథోత్సవం
22వ తేదీన కాళీయ మర్దనాలంకారం, అశ్వవాహనం
23వ తేదీన చక్రతీర్థం
24వ తేదీన సాయంత్రం ధ్వజావరోహనం,
ఏకాంతసేవ, పుష్పయాగం జరుగుతాయి.

# సీతారాములది జన్మజన్మల అనుబంధం

శ్రీమణికంఠ: జన్మజన్మల బంధం అని సినిమా పాటల్లో, సీరియల్స్‌లో అదే పనిగా వాడుతుంటారు. నిజానికి జన్మజన్మలబంధం సీతారాములది మాత్రమే. అందుకే వారిది ఆదర్శ, అన్యోన్య దాంపత్యమని వాల్మీకి నంఉచి ఎంతో మంది కవులు అభివర్ణించారు. సీతారాముల బంధం అలౌకికమైనదని, లోక కల్యానం కోసమే వారు దంపతులయ్యారని పలువురు కవులు అభివర్ణించిన దాంట్లో అణుమాత్రం అతిశయంలేదు. రాముడిని విడిచి క్షణమైనా జీవించలేని సీతమ్మ లంకలో అశోకవనంలో శింశుపా వృక్షం క ఇంద ఘడియలను రోజులుగా గడుపుతూ శ్రీరాముని కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఆమె కోసం లంకలో అన్వేషిస్తున్న ఆంజనేయునికి ఆమె కనిపిస్తుంది. ఆమె సీతమ్మ అవునా కాదా అని సందేహంలో ఉన్న ఆంజనేయునికి రావణుడు వచ్చి సీతమ్మతో మాట్లాడిన తరువాత ఆ సందేహం నివృత్తి అవుతుంది. అప్పుడు ఆంజనేయుడు మదిలో అనుకుంటాడు.

సీతారాముల బంధం లోకోత్తరమైనదని ఆమెను చూడగానే అనిపిస్తోంది. ఆమె వదనంలో ఆమెలో మాటల్లో నిరంతరం రాముని కోసం అన్వేషణ ధ్యోతకమవుతుంది. రాముడు ఎప్పుడొస్తాడా అన్న ఆత్రుత ఆమెలో కనిపిస్తోంది. సీతారాములు ఒకరిని విడిచి మరొకరు ఉండలేకపోవడం వల్లే శ్రీరామచంద్రుడు అరణ్యవాసానికి బయలుదేరినప్పుడు పట్టు పీతాంబరాలకు బదులు నారచీర ధరించి అడువులకు తానూ వస్తానని రామునితో అన్నప్పుడు రామునితో ఆమె బంధం ఎంత గాఢమైనదో అయోధ్యానగర వాసులు గ్రహించారు. ఆమెను వారించేందుకు శ్రీరామచంద్రుడే కాకుండా, అత్త, మామలు కూడా వారిస్తారు.

అయినప్పటికీ ఆమె పట్టు వీడని వైఖరిని ప్రదర్శించడం వల్ల ఎట్టకేలకు తన వెంట ఆమెను తీసుకుని వెళ్లేందుకు శ్రీరామచంద్రుడు అంగీకరిస్తాడు. సీతారాముల



అన్యోన్యానికి ప్రతీకగా ఇంకా చాలా దృష్టాంతాలు ఉన్నాయి. అందుకే, ఈనాటికీ వివాహ పత్రికల్లో

జానక్యా: కమలాంజలి పుటేయా: పద్మరౌగాయితా:
వ్యస్తా రౌఘవమస్తకేచ విలపత్కుంద ప్రసూనాయతా:
స్రస్తాశ్యామల కాయకాంతి కవితా మాయింద్ర నీలాయితా:
ముక్తాస్తాం శుభదాభవంతు భవతాం శ్రీరామవైవాహికా:

శ్లోకాన్ని ముందుగా ప్రచురిస్తుంటారు. ఆంజనేయుడు తనను పరిచయం చేసుకుని వివరాలు తెలిపిన తరువాత ఆయనను రాముడెలా ఉన్నాడో తెలుపమని సీతమ్మ అడుగుతుంది. ఆ అడగడంలో ఆత్రుత, ఆందోళనను గమనించిన ఆంజనేయుడు తనలో తాను అనుకుంటాడు.

**- శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు**

# పెద్దల మూఢనమ్మకం - పిల్లలకు ప్రాణసంకటం

## చంటి పిల్లల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**డా॥ సి.వి. మదన్‌కుమార్**
M.B.B.S., D.C.H.,
పుట్టిన పిల్లల మరియు చిన్న పిల్లల వైద్య నిపుణులు

**కుటుంబ నేపథ్యం**

**తాతయ్య :** సి. వెంకటస్వామి
కదిరి విఇఓగా 30 సం॥ పనిచేసారు
**తండ్రి :** సి.వి. కృష్ణమూర్తి, అడ్వకేట్,
కాంగ్రెస్ పార్టీ కదిరి పట్టణ అధ్యక్షులు
**విద్యాభ్యాసం :** 1 నుండి5 వరకు సరస్వతి విద్యామందిరం
6 నుండి 10 వరకు ప్రభుత్వ పాఠశాల, కదిరి
ఇంటర్ : క్యాస్ జూనియర్ కళాశాల, తిరుపతి
ఎం.బి.బి.ఎస్. : కర్నూలు ప్రభుత్వ వైద్యకళాశాల
డిసిహెచ్ : ముంబై.

గ్రామీణ ప్రాంత పెద్దల మూఢనమ్మకాలు చంటి పిల్లలకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. దీని కారణంగా చాలా మంది పిల్లలు మృత్యువుపాలవుతున్నారు. విద్యావంతులు సైతం తమ పిల్లలకు బాలగ్రహాలని చిటికలు వేయించడం జరుగుతోంది. పచ్చకామెర్లకు ముద్రలు వేయించడం చేస్తున్నారు. పుట్టిన పిల్లలు ఏడిస్తే కడుపునొప్పిగా భావించి బొడ్డుచుట్టూ వాతలు వేయడం జరుగుతోంది. ఇలాంటివి చేయడం వలన ఇన్‌ఫెక్షన్ వ్యాపించి అది మెదడుకు వ్యాప్తిచెంది పిల్లలు మృత్యువుపాలవుతున్నారని కదిరికి చెందిన రిషితా చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యులు డా॥ సి.వి. మదన్ మోహన్‌కుమార్ శ్రీమణికంఠ సంపాదకులతో ముఖాముఖిలో తెలిపారు.

తట్టు, చికన్‌పాక్స్ ఇవి ఒక వైరస్ వల్ల వ్యాప్తిచెందుతాయి. ఆటలమ్మ, అమ్మ వారుగా దీన్ని పిలుస్తుంటారు. పిల్లలకి తట్టుపోసినప్పుడు కల్లు తాపడం, వేపాకులో పడుకోపెట్టడంలాంటివి చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల ప్రమాదం అని చెప్పవచ్చు. ఖచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించి మెరుగైన వైద్యం పొందాలి. చాలా మంది చిన్న పిల్లలకు వజ, పసుపు, వసంతం లాంటివి తాపుతూ వుంటారు. ఇలా తాపేటప్పుడు పొరపోయి ఊపిరితిత్తుల్లోకి నీరు చేరి ప్రాణాపాయం జరిగే అవకాశం ఉంది.

వాయు (మూర్ఛ) (బాలగ్రహాలు) కనబడినప్పుడు చేతిలో తాళంగుత్తులు, చిటికెలు, బోదగుడిసె చూరిలో దూర్చడం, తలక్రిందులుగా (కాలుపైకి తలకిందకు) వేలాడదీసి గుమ్మంకు తాకించడం, దీపంకు గాజు కాల్చి గుర్తులు పెట్టడం లాంటి చేయడంతో చిన్నపిల్లలకు ప్రాణాపాయ ప్రమాదముంది. ఇలాంటి మూఢనమ్మ కాలతో చిన్నారులకు ప్రాణాపాయం వాటిల్లే ప్రమాదం అధికంగా వుంటుంది. చిన్నపిల్లలకు గవ దబిల్లలు (గడ్డల గంగమ్మ, Mumps) వైరస్ సోకితే ఎలాంటి నాటు వైద్యాలు చేయకూడదు. వాటంతంట అదే వ్యాధి తగ్గుముఖం పడుతుంది. వాయు (ఫిట్స్) సోకినప్పుడు 5 నుండి 10 నిమిషాలలోపు తగ్గిపోతుంది. వాయు (మూర్ఛ) కనబడినప్పుడు కుడివైపుకు తిప్పి పడుకోబెడితే సాధారణ స్థితికి వస్తారు.

కదిరి ప్రాంతంలో అధికంగా మలేరియా, దగ్గు, జలుబు, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి వ్యాధులు చిన్నపిల్లలకు అధికంగా సోకుతు న్నాయి.

**చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

పిల్లలు పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలి. చాలా మంది ముర్రుపాలు తాపకు ండా పిండేస్తుంటారు. అలా చేయకూడదు. ఆ పాలల్లో అధికంగా వ్యాధినిరోధక శక్తి ఉంటుంది. ఖచ్చితంగా ఆ పాలను తాపాలి. బిడ్డకు 8 నెలల వయస్సు వచ్చేంత వరకు తల్లిపాలనే తాపాలి. ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా వేసే అన్ని వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా వేయించాలి. శీతాకాలంలో చంటి పిల్లలకు వెచ్చని వాతావరణం కల్పించాలి. ఎక్కువగా నూలు దుస్తులను ఉపయోగించాలి.

ప్రస్తుతం పిల్లలకు సోకుతున్న వ్యాధులలో డెంగ్యూ వ్యాధి చాలా ప్రమాదకర మైనది. ఈ వ్యాధి పగటి వేళల్లో కుట్టే దోమ కారణంగా సోకుతుంది. జ్వరం వచ్చి తగ్గిన తర్వాత ఈ వ్యాధి లక్షణాలు బయటపడుతాయి. ముఖ్యంగా పిల్లలు నీరసంగా ఉండటం, వాం తులు, చేతులు ఎర్రగా మారడం, కాళ్ళు, చేతులు, కడుపు వాపురావడం, జ్వరంతో ఉండటం, డెంగ్యూవ్యాధి లక్షణాలు. పిల్లల తల్లిదండ్రులు ముఖ్యంగా ఓ విషయాన్ని గుర్తుంచుకోవాలి. పిల్ల లకు ఎటువంటి వ్యాధులు సోకినా కూడా సొంత వైద్యం చేయకుండా, తమ మూఢనమ్మకాలకు బలిచేయకుండా అనుభవజ్ఞులైన చిన్నపిల్లల వైద్యు లను సంప్ర దించి మెరుగైన వైద్యం చేయించి తమ పిల్లలకు ప్రాణాపాయం జరగకుండా జాగ్రత్త వహించాలి.

**– పచ్చార్ల ఆంజినేయులు నాయుడు , సంపాదకులు**

---

ఏప్రిల్ 8న

# శ్రీదుర్ముఖినామ సంవత్సర ప్రారంభం

# నవ్యత్వానికి నాంది 'ఉగాది'



శిశిరంలో స్తబ్దుగా ఉన్న పుడమి భానుడి చురుకైన కిరణాలతో చైతన్యదీప్తితో వెలిగిపోయే సమయం... నిన్నమొన్నటి వరకు వీడని చల్లదనం... తొలగని పొగమంచు మబ్బులు కనుమరుగైన వేళ... ఆకురాలి కళ తప్పిన చెట్టూపుట్టా లేలేత చిగుళ్ళతో కొత్త శోభను తెచ్చే వేళ... మావిచుగుళ్ళను తిన్న మత్తకోకిలలు తెలతెలవారుతుంటే కుహూ.. కుహూ... గమ్మత్తురాగాలను ఆలపించే వేళ... విరగబూసిన వేపపూత వెదజల్లే సువాసన ఆస్వాదించి కొత్త శక్తిని పుంజుకొనే వేళ... వసంతాగమనంతో ప్రకృతిమాత పులకరించే వేళ... వచ్చే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. తెలుగువారు జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. 'ఉగాది' అన్న తెలుగు మాట 'యుగాది' అన్న సంస్కృత పదానికి వికృతి రూపం. బ్రహ్మదేవుడు ఒక కల్పం ప్రళయంతో అంతమై తిరిగి కొత్త బ్రహ్మ కల్పంలో సృష్టిని ఆరంభించి రోజు. దీనికి ఆధారం 'సూర్య సిద్ధాంతం' అనే ఖగోళ జ్యోతిష గ్రంథంలోని ఈ శ్లోకం.

"చైత్రమాసి జగద్బ్రహ్మ సవర్ణ పథమే అహని వత్సరాదా వసంతాదౌ రసరాద్యే తదైవచ'

అంటే బ్రహ్మ కల్పం ఆరంభమయ్యే మొదటి యుగాది అంటే మొదటి సంవత్సవరం (ప్రభవ) లో మొదటి ఋతువు వసంత ఋతువులో మొదటి మాసం (చైత్రమాసం)లో మొదటి తిథి అయిన పాడ్యమి నాడు. మొదటి రోజైన ఆదివారం నాడు యావత్తు సృష్టిని ప్రభవింపజేసాడని అర్థం. అందుకే మొదటి సంవత్సరానికి 'ప్రభవ' అని పేరు. చైత్రమాసంలో శుక్లపక్షంలో సూర్యోదయ సమయానికి పాడ్యమి తిథి ఉన్న రోజును యుగాది. అదే ఉగాదిగా నిర్ణయించబడింది. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభిస్తారు. ఉగాది రోజున ఉదయమే లేచి అభ్యంగన స్నానం చేసి కొత్తబట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. కృతయుగంలో కార్తీక శుద్ధ అష్టమి రోజున ఉగాది జరుపుకునేవారని, త్రేతాయుగంలో వైశాఖ శుద్ధ తదియ రోజున ఉగాది జరుపుకున్నారని, ద్వాపరయుగంలో మాఘ శుద్ధ అమావాస్య రోజున ఉగాది జరుపుకునే వారని పురాణాలు చెబుతున్నాయి.

పండగ ప్రత్యేకం 'ఉగాది పచ్చడి'

ఇతర పండగలలాగే ఉగాది నాడు తలంటి స్నానాలు, కొత్తబట్టలు, పిండివంటలు, బంధుమిత్రుల రాకపోకలతో పండగ సంరంభం వెల్లివిరుస్తూ వుంటుంది అందరి ఇళ్ళల్లో... అయితే పంచాగ శ్రవణం, ఉగాది పచ్చడి మాత్రం ఈ పండగ ప్రత్యేకతలు. ఈ పండగకు మాత్రమే చేసుకొనే ఒక తినే పదార్థం. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, వగరు,కారం, ఉప్పు, చేదు అనే ఆరు రుచులు కలగలుపు. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి ఇస్తుంది. ఈ పచ్చడి చెరకు, అరటిపళ్ళు, మామిడికాయలు, వేపపువ్వు, చింతపండు, బెల్లం మొదలైన పదార్థాలతో చేస్తారు. దీన్ని శాస్త్రాలలో 'నింబ కుసుమ భక్షణం' అని పేర్కొన్నారు. ఋతు మార్పు కారణంగా వచ్చే వాత, కఫ, పిత్త దోషాలను హరించే ఔషధంగా ఉగాది పచ్చడి తినే ఆచారం ఆరంభమైందని అంటారు. ఈ పచ్చడిని శ్రీరామనవమి వరకు తినాలని శాస్త్రాలు చెబుతున్నాయి.

'త్యామష్ఠ శోక నరాభీష్ట
మధుమాస సముద్భవ
నిబామి శోక సంతప్తాం
మమ శోకం సదా కురు'

ఈ మంత్రం చదువుతూ ఉగాది పచ్చడి తినాలని మన శాస్త్రాలు చెబుతున్నాయి. ఉగాది పచ్చడి ఆహారంలో ఉండే ఔషధ గుణాన్ని, వృక్షసంరక్షణ అవసరాన్ని, ఆయుర్వేదానికి ఆహారానికి గల సంబంధాన్ని చెప్పడమేకాక పండగలకు, ఆచారాలకు, సముచిత ఆహారానికి గల సంబంధాన్ని చాటి చెపుతుంది. ఉగాది రోజున తినే పచ్చడిలో కొత్త చింతపండు, లేత మామిడి చిగుళ్ళు, అశోక వృక్షం చిగుళ్ళు, కొత్త బెల్లం, వేప పూత, మామిడికాయ ముక్కలు, చెరుకు ముక్కలు, జీలకర్ర లాంటివి ఉపయోగించాలి. ఈ పచ్చడి శారీరక ఆరోగ్యానికి కూడా ఎంతో శ్రేష్ఠమని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది. ఈ పచ్చడిని ఖాళీ పొట్టతో తీసుకున్నప్పుడు ఆరోగ్యానికి మంచిదంటారు. వేపపూత పచ్చడికి శాస్త్రంలో నింబకుసుమ భక్షణం అని పేరుంది. సంవత్సరమంతా అనారోగ్యం లేకుండా హాయిగా ఉండేందుకు ఈ పచ్చడి ఉపకరిస్తుందని వైద్యులు చెప్పేమాట. అయితే ఒక్క పూట తింటేనే అంత ఫలితం వస్తుందా అన్న సందేహం కూడా ఉంది. కానీ ఈ వేపపూత పచ్చడిని సేవించటం చైత్ర శుక్ల పాడ్యమి నుండి పౌర్ణమి వరకు కానీ లేదా కనీసం ఉగాది పండగ నుండి తొమ్మిది రోజుల పాటైన వసంత నవరాత్రుల వరకూ అయిన సేవించాలి. అలా సేవిస్తే వాత, పిత్త, శ్లేష్మాల వల్ల ఏర్పడే దోషాలు హరిస్తాయి. ఉగాది పచ్చడి తిన్న తరువాత శాస్త్ర విధిగా ఉగాది పండుగను జరుపుకునేవారు. పూర్ణ కుంభ లేక ధర్మ కుంభ దానాన్ని చేస్తుంటారు. ఈ ధర్మ కుంభ దానం వల్ల సంవత్సరమంతా కోరిన కోరికలు తీరుతాయన్నది నమ్మకం.

ఉగాది భావాన్ని తెలిపేది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలకు ప్రతీక. జీవితం అన్ని అనుభవాలకు ప్రతీక. జీవితం అన్ని అనుభవాలు కలిగినదైతేనే అర్థవంతం అని చెప్పే భావం ఇమిడి ఉంది. పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క భావానికి, అనుభవానికి ప్రతీక. బెల్లం – తీపి, ఆనందానికి సంకేతం. ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం. వేపపువ్వు – చేదు, బాధ కలిగించే అనుభవాలు, చింతపండు – పులుపు, నేర్పుగా వ్యవహరించవలసిన పరిస్థితులు, పచ్చిమామిడి ముక్కలు – పులుపు, కొత్త సవాళ్ళు, మిరపపొడి – కారం, సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు.

**– శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు**

---




# స్వాగతం... సుస్వాగతం...



**శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సావానికి విచ్చేయు అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం**



**శ్రీ దుర్ముఖినామ తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది', మరియు 'శ్రీరామనవమి' , గుడ్‌ఫ్రైడే పర్వదిన శుభాకాంక్షలు...**

**బసిరెడ్డి మహేంద్రరెడ్డి, ల్యాండ్‌లార్డ్, దొన్నికోట.**
**నల్లమాడ మండలం.**


**ఓడిసి యం. కొత్తపల్లి అయ్యప్ప ఆలయానికి రేకుల షెడ్డు వితరణ**

**మండల సమీపంలో యం.కొత్తపల్లి బండపైన వెలసిన అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణంలో అయ్యప్ప స్వామి భక్తాదులు, మాలాధారుల సౌకర్యార్థం కోసం యం. కొత్తపల్లికి చెందిన పి. భాస్కర్‌రెడ్డి, పి. త్రివేణి దంపతులు రూ. 80,000/- వెచ్చించి రేకుల షెడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చినందుకు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజినేయులు నాయుడు, భక్తాదులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ...**

# బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలు ...

రాష్ట్రంలోని నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న క్షేత్రం కదిరి. జిల్లా కేంద్రం అనంత పురానికి సుమారు వంద కిలోమీటర్ల దూరంలో వున్న ఈ క్షేత్రంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కొలువై వున్నారు. పురాణ, చారిత్రక విశేషాలెన్నో ఈ క్షేత్రం సొంతం. నరసింహుడి నామస్మరణతో పుణీతమవు తున్న క్షేత్రం కదిరి. ఈ క్షేత్రంలో కొలువై ఉన్న ప్రహ్లాదవరద లక్ష్మీ నరసింహస్వామి భక్తుల మనో భీష్టా తీర్చే కలియుగ దైవంగా పూజలందుకుం టున్నాడు. కదిరిలో స్వామి వారు ప్రహ్లాద, అమృతవల్లీ సమేతంగా దర్శనమిస్తారు.



**ఖాద్రి క్షేత్ర పురాణం :**

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దివ్యక్షేత్రం అత్యంత ప్రాచీన మైనదిగా విరాజిల్లుతోంది. ఈ ఆలయానికి కొన్ని వందల యేళ్ల చరిత్ర ఉంది. శ్రీ నరసింహస్వామి కృతయుగాన అర్జున వృక్షాన వెలసినట్లు ప్రతీతి. పదవ శతాబ్ధంలో పట్నం పాలెగాడయిన రంగనా యకుల వారి గోవులు కదిరి వృక్షం కింద ఉన్న సాలె గ్రామాలను తమ పాలతో అభిషేకించేవట. ఫలితంగా రంగనాయకులకు సకల ఐశ్వర్యాలు సిద్ధించాయని చెబుతారు. అనంతరం ఒక రోజు నృసింహ స్వామి వారు పాలెగాడికి స్వప్నంలో కనిపించి గర్భాలయ నిర్మాణం చేపట్టాలని ఆదేశించినట్లు చెబుతారు. దీనితో అతడు భక్తి శ్రద్దలతో స్వామి వారికి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు పురాణ కథనం.

- పూర్వం ఈ క్షేత్రాన్ని ఖాద్రీ అని పిలిచేవారు. 'ఖా' అంటే విష్ణుపాదం, 'అద్రి' అంటే కొండ అని అర్థం. విష్ణుపాదం కలిగిన ఈ కొండే ఖాద్రీ అని పిలువబడింది. కాలక్రమేణా ఈ క్షేత్రం కదిరిగా నామాం తరం చెందింది.
- స్వామివారు ఖాద్రీ వృక్షం క్రింద వెలిశాడని, అందుచేతనే ఖాద్రీ అనే పేరు వచ్చిందని కూడా మరో కథనం ప్రచారంలో ఉంది. కదిరిలో శ్రీవారు కొలువై ఉండడం వెనుక మరొక కథనం కూడా ప్రచారంలో ఉంది. భృగు మహర్షి శ్రీ మహావిష్ణువు అనుగ్రహం కోసం తపస్సు చేస్తుండగా స్వామివారు ప్రసన్నమై... తాను ఇక్కడున్న భృగు తీర్థంలో వేంచేసి వున్నానని, తన ప్రతిబింబాలను ఆరాధించి ప్రపంచానికి తెలియజేయాలని ఆదేశించారట. దీనితో ఆయన వసంత రుతువున వాటిని వెలికి తీసి ప్రాణప్రతిష్ట చేసి వసంత వల్లభులు అని పేరు పెట్టారట.
- ఇక్కడ స్వామి వారు వెలియడం వెనుక మరో పురాణ గాథ కూడా ఉంది. హిరణ్యకశ్యపుడిని చంపిన స్వామి వారి రౌద్రరూ పాన్ని తగ్గించమని ఇంద్రాదిదేవులు, ప్రహ్లాదుడు కోరగా స్వామివారు శాంతించి ఈ క్షేత్రంలో ప్రహ్లాదుడి సమేతంగా వెలిశారట.

**ఆలయ నిర్మాణ చరిత్ర :**

విజయనగర ప్రభువులైన శ్రీ హరిహర రాయల వారి పాళెగానిగా ఉన్న రంగనాయుడు కదిరి ప్రాంతంలోని వేదారణ్యాన్ని చదును చేసి స్వామి వారి పూర్వ ద్వార గోపురం, రంగమంటపం చుట్టూ ప్రాకారాలను నిర్మించాడు. అదేవిధంగా అమ్మవారి ఆలయాన్ని కూడా నిర్మించారు. తర్వాత హరిహరరాయుల వారి ఆదేశం మేరకు రామస్వామి మంటపం, ఆళ్వార్ కోవెల, దేవరచెరువు కట్టించాడు. మరొక నాయుడు దక్షిణ గోపురం, కల్యాణ మండపము నిర్మించాడు. కొక్కంటి పాలెగాళ్లు పశ్చిమ గోపురం, భాష్యకారుల కోవెల, అర్జున నదీ తీరాన ఉట్టి నిర్మించారు. ఎమ్మినాయుడు ఉత్తర గోపురం, భవ నాశికి పశ్చిమంగా ఉట్టి, వేయి స్థంభాల మండపాలను నిర్మిం చాడు. మొత్తం మీద ఈ ఆలయం ఐదు దశలుగా నిర్మించారు. మొదటి దశలో గర్భమండపం, అమ్మవారి దేవస్థానం, రెండవ దశలో రామ స్వామి మండపం, ఆళ్వారు కోవెల, దేవరచెరువు, మూడవ దశలో దక్షిణగోపురం, కల్యాణమండపం, నాలుగోదశలో భాష్యకారుల కోవెల, మద్దిలేటి ఉట్టి నిర్మాణాలు జరిగాయి. చివరగా ఐదో దశలో ఉత్తర గోపురం, వేయికాళ్ల మండపం నిర్మాణాలు జరిగాయి.

**అబ్బురపరిచే వాస్తు కట్టడాలు :**

లక్ష్మీనరసింహ ఆలయ వాస్తును పరిశీలిస్తే ఎంతటివారైనా సంభ్రమాశ్చర్యాలకు గురికాక తప్పదు. ద్రావిడ నిర్మాణం రీతిలో ఈ ఆలయం నిర్మించడి ఉంది. ద్రావిడ నిర్మాణాలే కాక హొయసాల, చాళుక్య, విజయనగర శైలిలో కూడా ఆలయ నిర్మాణాలు మనకు కనిపిస్తాయి. ప్రధాన ఆలయంలోని గర్భగృహం, దానిపై గల విమానం, అందులోని అర్ధమండపం, రంగమండపాల నిర్మాణం అద్భుతంగా నిర్మితమై ఉన్నాయి. అమృతవల్లి ఆలయ మండపంలో గల స్థంభాలు శిల్పశాస్త్రానికే తలమానికంగా నిలిచాయి. ఇటువంటి స్తంభాల నిర్మాణాన్ని క్రీస్తు శకం 8వ శతాబ్ధంలో నిర్మించి కంచి కైలాసనాథుడి ఆలయంలో, మామల్లపురంలోని యమపురి మండ పంలో మాత్రమే చూడగలం. ఈ వాస్తు రూప శిల్పాలను గమనిస్తే విజయనగర సామ్రా జ్యంపై హొయసాలుల ప్రభావం పడినట్లు తెలుస్తోంది. రంగ మండ పంలో గల ఒక శిల్పం విశేషంగా ఆకట్టుకుంటుంది. హరిణాన్ని (కుం దేలు) వేటాడుతున్న చెంచు లక్ష్మీ ధనస్సును ధరించి ఉండగా, ఆమె కాలిలోని ముల్లు తీస్తున్న నరసింహుడి శిలారూపం అద్భుతంగా తీర్చిదిద్దారు.

## శ్రీ ఖాద్రి నరసింహుడి బ్రహ్మోత్సవాలు ...



'శ్రీదేవీ భూదేవీ సమేతుడైన శ్రీ ఖాద్రీనరసింహుడి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో అత్యంతఘనంగా జరుగుతాయి. ప్రధానంగా కల్యానోత్సవం, బ్రహ్మరథోత్సవాల్లో భక్తులు లక్షలాదిగా తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రుల వుతారు. 16 రోజుల పాటు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివ స్తారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభించడాన్ని అంకురార్పణ అంటారు. అంకురార్పణలో భాగంగా అర్చకులు నవధాన్యాలను కొత్త కుండలలో వేసి యాగశాలలో పుజాది కార్యక్రమాలు చేపడతారు.

**భవనాశిని తీర్థం :** ఇది ఆలయానికి ఈశాన్య భాగంలో ఉంది. ఈ పుష్కరిణిలో తీర్థ సాన్నమాచరిస్తే సర్వపాపాలు హరించుకుపోతాయని పురాణాలు చెబుతున్నాయి. భూరిశ్రవుడనే ఓ ముని మోక్షం కోసం భారతదేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటుండేవారట. శ్రీవ్యాస భగవానుడి ఆదేశంతో భూరిశ్రవుడు ఖాద్రీ క్షేత్రానికి వచ్చి భవనాశినిలో స్నానమాచరించి శ్రీ నరసింహస్వామిని సేవిస్తాడు. దీనితో వెంటనే మునికి మోక్షం ప్రాప్తించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగా దీనికి భవనాశిని తీరమనే పేరు వచ్చినట్లు చెబుతారు.

– కోడూరు శ్రీధర్, సహసంపాదకలు

# శ్రీవారి దివ్యమంగళ రూపం









గర్భాలయంలోని నరసింహస్వామి దివ్యమం గళరూపం భక్తులను ఇట్టే కట్టి పడేస్తుంది. ఎనిమిది చేతులు గల నారసింహుడు తన తొడలపై హిరణ్యక శ్యపుని ఉంచుకుని ఒక చేతితో శిరస్సును, ఒక చేతితో పాదాలు పట్టుకుని కనిపిస్తాడు. మరో రెండు చేతులతో ఉదరాన్ని చీల్చుతుండగా, రెండు చేతుల్లో శంకుచక్రాలను, మరో రెండు చేతుల్లో ఖడ్గాన్ని, ఖేటకాన్ని ధరించి ఉంటారు. ఇక్కడ స్వామి వారు స్తంభం నుంచి ఉద్భవించినట్లు కాకుండా కేవలం నరసింహుడిగా దర్శనమిస్తాడు. కాగా మూల విరాట్ రూపంలో స్వామివారు హిరణ్యకశ్యపుని సంహరిస్తుండగా ఆయన కుమారుడు ప్రహ్లాద వరదుడు అంజలిముద్రలో ఉండడం ఈ ఆలయం లోని ప్రత్యేకత. ఈ విధంగా మరో ఏ ఆలయంలోనూ లేకపోవడం విశేషం. అయితే రంగమండపంలోని యోగ నరసింహమూర్తి ప్రత్యేకంగా కనిపిస్తాడు. నరసింహస్వామి మోకాళ్ల వరకు మడిచి, పద్మాసన స్థితుడై యోగముద్రను ధరించినట్లుగా శ్రీవారు దర్శనమిస్తారు.

# శ్రీవారి సేవలో కందికుంట దంపతులు



శ్రీమతి యశోద & శ్రీ కందికుంట వెంకటప్రసాద్ గారు

శ్రీమత్ ఖాద్రీ నరసింహుడి 2016 బ్రహ్మోత్సవాలలో భాగంగా నియోజకవర్గ వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకటప్రసాద్ దంపతులు లక్షలాది రూపాయలతో ఆలయంలో విద్యుద్దీపాలంకరణ, పుష్పాలంకరణలతో పాటు, పలు చోట్ల ఆర్చీలు, అన్నప్రసాద వితరణను ఏర్పాటు చేయించారు. అంతేకాకుండా ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులతో సమీక్షలు జరిపి స్వామివారి సేవలో పాల్గొంటున్నారు.

2015 డిసెంబరు 21 ముక్కోటి ఏకాదశినాడు ఆలయంలో ద్రాక్ష తీగలు, వివిధ రకాల పుష్పాలు అలంకరించడంతో భక్తాదులు వనయాత్ర తలపించే విధంగా స్వామిని దర్శించుకున్నారు.







# తీర్థాలకు ప్రసిద్ధి :

కదిరి క్షేత్రం ఆరు తీర్థాలతో పరివేష్టితమై క్షేత్ర మహిమను తెలియజేస్తోంది. ఆ తీర్థాల్లో అర్జున, శ్వేత పుష్కరిణి శ్రీ తీర్థం, గరుడ తీర్థం, భవనాశిని, భృగుతీర్థం... వీటి పవిత్రతను గురించి పురాణాల్లో ఎంత గొప్పగా పేర్కొన్నారు.

**అర్జున తీర్థం :** అరణ్యవాస సమయంలో పాండవ మధ్యముడైన అర్జునుడు ధర్మరాజు అనుమతితో తీర్థయాత్రలు చేస్తూ కదిరి క్షేత్రానికి వచ్చాడని ప్రతీతి. ఖాద్రీ ఆలయానికి పశ్చిమాన ఉన్న అర్జున నదీ తీరానికి చేరుకుని ప్రతి నిత్యం స్నానం, జపాలు చేసి ధ్యాన నిమగ్నుడై అనంతరం ఇక్కడున్న శ్రీ నరసింహస్వామిని దర్శించుకునేవారట. అక్కడున్న ఓ మహావృక్షం కింద అర్జునుడు తన ధ్యాన జపాలను కొనసాగించాడట. ఈ నేపథ్యంలో ఆయన తపానికి మెచ్చి శ్రీ నరసింహస్వామి ప్రత్యక్ష్యమయ్యారట. శ్రీ నరసింహస్వామి స్పర్శచే అర్జునుడు తపస్సు చేస్తున్న వృక్షం శాపవిమోచనం పొందుతుందట. దుర్వాసుడి శాపవశాన ఉన్న ముని కుమారుడు శాప విమోచనం పొంది శ్రీ నరసింహస్వామి అనుగ్రహం పొందుతాడట. దీనితో తాను తపస్సు చేసిన వృక్షం తన పేరుతో లోకంలో ప్రసిద్ధిమైన పవిత్రతను పొందాలని నరసింహస్వామి వారిని అర్జునుడు కోరుతాడట. దీనితో స్వామివారు తథాస్తు అని ఆశీర్వదించి అంతర్ధానమవుతాడు. అర్జునుడు తపస్సు చేసిన ఆ నదీ తీరాన గల తీర్థం అర్జున తీర్థంగా ప్రసిద్ధికెక్కిందని పురాణ కథనం. ఈ తీర్థం పలువురికి జ్ఞానయోగ ఫలసిద్ధిగా ప్రసిద్ధి చెందింది.

**శ్వేత పుష్కరిణి :** స్తోత్రాద్రి సమీపంలో బ్రహ్మ తన సృష్టి కార్య నిమిత్తమై శ్రీమన్నారాయణుడి గురించి తపస్సు చేశాడట. కొంతకాలానికి శ్రీమన్నారాయణుడు బ్రహ్మకు ప్రత్యక్షమవుతాడట. బ్రహ్మ తన కమండలం ద్వారా శ్రీ మహావిష్ణువు పాదాలు కడిగారట. ఆ జలం సరోవరమై వెలిసిందట. అంతటి పవిత్రమైన సరోవరాన జాబాలి అనే పేరుగల మహర్షి కుమారుడు శ్వేతకేశుడు తపస్సు చేశాడట. అదే ప్రదేశంలోనే గాలవుని శాపంతో చిత్రకేశుడనే గంధర్వ కుమారుడు రాక్షస రూపుడై శోణితుడనే పేరుతో సంచరిస్తుంటాడట. ప్రవృత్తిచే శోణితుడు ఒక రోజు స్నానమాచరించబోయి శ్వేతకేశుడిని సంహరించబోతాడట. దీనితో జాబాలి కోపోద్రిక్తుడై గంధర్వ రూపంలో ప్రత్యక్షమై ఇక్కడే ఉండిపోవాల్సిందిగా శపించాడట. పవిత్రమైన ఈ సరోవర తీరాన శ్వేతకేశుడు తపమాచరించి ముక్తి పొందిన కారణంగా ఈ పుష్కరిణికి శ్వేత పుష్కరిణి అనే పేరు వచ్చింది.

**శ్రీ తీర్థం :** ఇది నరసింహస్వామి ఆలయానికి ఉత్తర భాగాన ఉండేదట. ఇక్కడి తీర్థం వివిధ రకాల పుష్పాలతో సువాసనలు వెదజల్లేదట. ఇక్కడే శ్రీ నరసింహ ప్రభువు శ్రీ మహాలక్ష్మితో కలిసి జలక్రీడలాచరిస్తుండేవారట. ఈ తీర్థంలో స్నానమాచరించిన వారికి సర్వ కోరికలు తీరుతాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ తీర్థంలో స్నానమాచరించి శ్రీలక్ష్మీదేవిని పూజిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని బ్రహ్మాండ పురాణంలో పేర్కొన్నారు.

## గరుడతీర్థం :



గరుత్మంతుడు తన తల్లిని దాస్య విముక్తిని చేసేందుకు ఓ రోజు దేవేంద్రుడిని ఎదురించి అమృతభాండం తీసుకొచ్చి తన తల్లికి అందజేస్తాడట. కాగా దేవేంద్రుడి వద్దకు వెళ్లే ముందు వేదారణ్యంలోని ఈ నదీ తీరంలో గంగ అంతర్వాహినిగా ప్రవహించడం వల్ల అక్కడి తీర్థంలో స్నానమాచరించి మంత్రోపాసన చేశాడట. అందుచేతనే పైచేయి సాధించి అమృతభాండాన్ని చేజిక్కించుకున్నాడని బ్రహ్మాండ పురాణంలో ఉంది. దీంతో ఆ తీర్థానికి గరుడ తీర్థమని పేరు వచ్చిందట. ఈ తీర్థం ప్రస్తుతం కదిరి సమీపాన గల గజ్జలరెడ్డిపల్లికి దక్షిణ భాగంలో మద్దిలేటి గట్టున ఉంది. అదేవిధంగా కశ్యపప్రజాపతి భార్య వినత విష్ణుతల్ప సంతానం కోసం ఖాద్రీ క్షేత్రానికి వచ్చి అర్జున నదీ తీరాన ఒక ప్రదేశం వద్ద ఉన్న సరస్సులో పుణ్యస్నానమాచరించి నారాయణ మంత్రం జపిస్తూ... విష్ణువు గురించి తపస్సు ప్రారంభిస్తుందట. తపస్సుకు మెచ్చిన శ్రీ మహావిష్ణువు ప్రత్యక్షమై వితను ఆశీర్వదించి అభీష్టి సిద్ధికలుగుగాక అని ఆశీర్వదించి అదృశ్యమయ్యాడట.

# శ్రీవారి సేద తీర్చే మందిరాలు (ఉట్టి)



శ్రీ ఖాద్రీ నరసింహుడు తిరువీధుల్లో సంచరించేటప్పుడు సేదతీరేందుకు కదిరి చుట్టు ప్రక్కల 12 శ్రీవారి ఉట్లు ఉన్నాయి. ఉట్టి అంతే రాతి స్థంభాలతో కూడిన మండపాలు. వాటిలో రంగనాయణివారి ఉట్టి, జిరివాండ్ల యంగశెట్టి ఉట్టి, అచ్చయ్య ఉట్టి, గొల్లువాండ్ల ఉట్టి, గంటే ముచ్చిన్న ఉట్టి, కొమ్మరవాండ్ల బక్కన్న ఉట్టి, పూర్వోవి గురికాండ్లు పుత్రేయంగన్న ఉట్టి, కోమటివాండ్ల పేర్ల వంకప్ప ఉట్టి, కంసలవాండ్ల తిమ్మప్ప ఉట్టి, బెస్తవాండ్ల సింగన్న ఉట్టి, అంగజాలవాండ్ల తిమ్మ ఉట్టి, మాధవనంది లక్ష్మయ్య ఉట్టి, దేశమువారి గురప్ప ఉట్టి, కొక్కంటి నారసింహనాయని వారి ఉట్టి, శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ సేద మందిరాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. కదిరిలోని పలు వీధులకు వీటి పేర్లు స్థిరపడ్డాయి. స్వామివారికి సంవత్సర కాలంలో జరిగే ఎన్నో ఉత్సవాల్లో స్వామి వారు గ్రామాల్లో సంచరిస్తూ ఈ ఉట్టి స్థానాల్లో కాసేపు సేద తీరుతారు. ఇలా సేద తీరడాన్ని స్థానికులు ఉత్సవాలుగా నిర్వహించడం ఆనవాయితీ.

## భృగుతీర్థం :



అధోక్షజుడైన (అరికాలిలో కన్నుగల ) భృగు మహర్షి వైకుంఠ దర్శనానికి వెళ్లగా శ్రీ మహావిష్ణువు శ్రీ లక్ష్మీదేవితో సరససల్లాపాలు చేస్తూ మహర్షి రాకను గమనించలేక పోయాడట. దీనితో కోపోద్రిక్తుడైన భృగమహర్షి శ్రీ మహావిష్ణువు వక్ష స్థలాన్ని తన కాలితో తన్నాడట. దీనితో శ్రీ మహావిష్ణువు మహర్షి గర్వాన్ని అణచివేసేందుకు కాలిలోని కంటిని మెల్లగా తీసివేశాడట. దీనితో మహర్షి అహంభావం నశించి సర్వలోక రక్షకుడైన నారాయణుడిని స్మరిస్తూ ఖాద్రి క్షేత్రానికి చేరుకున్నాడట. ఇక్కడున్న ఓ సరోవర ప్రాంతానికి వచ్చి మహావిష్ణువు గురించి నరసింహస్వామిని సేవిస్తాడట. కొంతకాలానికి శ్రీ మహావిష్ణువు ప్రత్యక్షమై మహర్షిని అనుగ్రహించి వరం ప్రసాదిస్తాడట. దేవదేవుడైన శ్రీ స్వామివారిని ప్రతి నిత్యం కొలిచే భాగ్యాన్ని ప్రసాదించమని మహర్షి కోరుకుంటాడట. అప్పుడు శ్రీమహావిష్ణువు తన దివ్య మంగళస్వరూపంతో పాటు శ్రీదేవీభూదేవీ సమేత విగ్రహాలను ఆ మహర్షికి అందజేసి నిత్యం కొలుచుకునే భాగ్యం ప్రసాదించాడట. మహర్షి స్నానమాచరించిన ఈ సరోవరాన్ని భృగుతీర్థం అని నేటికీ పిలుస్తున్నారట. ఇదే ఆలయం వెనుక (పడమటభాగం) వైపు గల కోనేరు. ఈ పుష్కరిణిలో స్నానమాచరించిన వారు సర్వపాపాల నుంచి విముక్తులై మోక్షం పొందుతారని పురాణాలు చెబుతున్నాయి.

– శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు

# మానసిక ప్రశాంతతకు నిలయం ఖాద్రీ క్షేత్రం

పవిత్ర జలం, దివ్యమైన వనం ఉన్న ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా పిలవడం పరిపాటి. తీర్థస్నానం, భగవద్దర్శనం, వనవిహారం, మానవుడికి మానసిక ప్రశాంతతను చేకూర్చుతాయి. భౌతికమైన సంసార విషయాల నుంచి విసిగి వేసారిన వారికి ఎక్కడ ప్రశాంతత, మానసిక శాంతి కలుగుతాయో అదే దివ్యక్షేత్రం... పుణ్యక్షేత్రం. ఈ మానిసిక స్థిరత్వంతోనే మానవుడిలో తనకంటే ఈ ప్రపంచంలోని అన్నింటికీ అతీతమైన శక్తి ఒకటుంటుందనే విశ్వాసం నెలకొంది. అదే ఆధ్యాత్మిక పురోగమనానికి మార్గంగా నిలుస్తుంది. ఇటువంటి పుణ్యక్షేత్రాలు దేశంలో అడుగడుగునా దర్శనమిస్తాయి. అందుకే ఈ నేలను పుణ్యభూమిగా పిలుస్తున్నారు. ఎంత శాస్త్ర విజ్ఞానాన్ని సాధించినా, ఆకాశపథంలో గ్రహాంతర రహస్యాలు ఛేదిస్తున్నా, అణువు నుంచి బ్రహ్మాండ రహస్యాలు వెలికితీస్తున్నా మానసిక ప్రశాంతత కరువై పాశ్చాత్యులు భారతదేశం వైపు పరుగులు తీస్తున్నారు. ఇలాంటి మానసిక ప్రశాంతతకు ప్రాచీన కాలం నుంచి పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన క్షేత్రాల్లో శ్రీ ఖాద్రీ క్షేత్రం ఒకటి. ఈ క్షేత్ర మహత్యాన్ని అందులోని విశిష్టతను బ్రహ్మాండపురాణాల్లో ఘనంగా పేర్కొన్నారు. ఈ స్థల చరిత్ర, ప్రదేశ పవిత్రతను, తీరాల విశిష్టతను నారదుడికి రుద్రుడు వివరించినట్లుగా పురాణాలు చెబుతున్నాయి.

# నాటి అమరావతి నేటి “అమడగూరు”

పూర్వం 830 సంవత్సరాల క్రితం ఈ అమడగూరు ప్రాంతాన్ని అమరావతి పట్టణంగా పిలుస్తుండేవారు. ఈ అమరావతి పట్టణాన్ని శ్రీరంగరాజు అనే రాజు పరిపాలించేవారు. ఈ రాజు పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తుండేవారు. అయితే ఈ ప్రాంతాన్ని పాలించే శ్రీరంగరాజుకు మాత్రం సంతానం లేక మానసిక ఒత్తిడికి లోనవుతుండేవారు. ఈ రాజు సంతానం కోసం ఎన్నో దానాలు, ధర్మాలు, యాగాలు చేసినప్పటికి ఫలితం లేకపోయింది. ఒక నాటి రాత్రి శ్రీరంగరాజుకు అమ్మవారు కలలో కన్పించి ఈ ప్రాంతానికి రెండు వైపులా రెండు చెరువులు త్రవ్వించి ఈ ప్రాంతంలో అమ్మవారి పేరిట ఆలయాన్ని నిర్మిస్తే, నీకు సంతానం కల్గుతుందని చెప్పినట్లు కథనం. అయితే ఆ రాజు అదేవిధంగా అమరావతి పట్టణానికి రెండు వైపులా ఒక వైపు పెద్ద చెరువు. మరో వైపు దేవగుడిచెరువలను నిర్మించి ఈ ప్రాంతంలో అమ్మవారి పేరిట ఆలయాన్ని నిర్మించారు. అమరావతి పట్టణంలో నిర్మించిన ఈ ఆలయంలో ఉన్న అమ్మవారిని, అమడగూరు అమ్మగా కొలుస్తుండేవారు. నేడు ఈ అమడగూరమ్మనే చౌడేశ్వరి దేవిగా భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. ఆ తర్వాత రాజుకు సంతానం కల్గి ప్రజలంతా సుభిక్షంగా జీవనం సాగిస్తుండేవారు. కాలక్రమేణా ఈ అమరావతి పట్టణమే నేడు అమడగూరుగా రూపాంతరం చెందింది. ఆనాటి నుంచి ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని చైత్రమాసంలో ఈ ఆలయంలో అర్చకులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం వెంకటేష్ ఈ ఆలయ ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ధర్మకర్త ఆధ్వర్యంలో అమ్మవారు ఉగాది పండుగ నుండి పౌర్ణమి వరకు మండల పరిధిలోని 16 గ్రామాలలో ఒక్కొక్కరోజు ఒక్కో గ్రామంలో భక్తుల పూజలు నిమిత్తం గ్రామాలలో గ్రామోత్సవం గావించడం జరుగుతోంది.

**– కొత్తపల్లి శివయ్య, పుట్టపర్తి ప్రతినిధి**




స్వాగతం... సుస్వాగతం...

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సావానికి విచ్చేయు
అశేష భక్తజనానికి మరియు **అమడగూరు శ్రీచౌడేశ్వరిదేవి అఖండ జ్యోతి ఉత్సవాలకు** విచ్చేయు భక్తులకు స్వాగతం... సుస్వాగతం...
శ్రీ దుర్ముఖినామ తెలుగు నూతన సంవత్సరాది ‘ఉగాది’, మరియు ‘శ్రీరామనవమి’ , శుభాకాంక్షలు...





జె. శ్యాంబాబు నాయుడు,
తెలుగు యువత నాయకులు, అమడగూరు

# లోకరక్షకుడు క్రీస్తు



**మార్చి 25న గుడ్‌ఫ్రైడే**
**27న ఈస్టర్ వేడుకలకు**
**ప్రార్థనా మందిరాలు ముస్తాబు**



శ్రీమణికంఠ : లోకాన్ని ప్రేమించి... సర్వజనుల పాపాలను హరించడానికి వచ్చిన దైవకుమారుణ్ణి 'గుడ్ ఫ్రైడే' నాడు కొందరు దుష్టులు నానా హింసలు పెట్టి కల్వరి కొండపై సిలువకు ఎర చేసినా... మహాద్భుతమే జరిగింది. జెరూసలేం లోని యేసేపు గుహలో ఉంచిన ఏసు పార్థివ దేహం మూడవ రోజైన ఆదివారం వింతకాంతులు వెదజల్లుతూ తిరిగి లేచి ంది. మరణాన్ని జయించి సజీవుడై ఏసు వచ్చిన పవిత్ర దినాన్ని లోకమంతా ' ఈస్టర్'గా జరుపుకుంటోంది. అదే సంప్రదాయం వేల సంవత్సరాల తరబడి కొనసాగుతూనే వచ్చింది.

జిల్లాలోని ప్రతి ప్రార్థనా మందిరంలో పండుగ వాతావరణానికి ఆదివారం ఏర్పాటు చేస్తారు. శాంతి ద్వారా మాత్రమే ఎదుటివారిని జయించాలన్నది ఈస్టర్ సందేశమని పాస్టర్లు పేర్కొంటున్నారు. సమాధి చేయబడి పునరుత్థానుడై లేచిన క్రీస్తు మాత్రమే దైవమని క్రైస్తవలోకం భావించింది.

ఎదుటివారిని క్షమించడంలోనే ఆనందం పొందాలని లోకరక్షకుడైన ఏసు చెప్పిన మాటలు అక్షరసత్యాలని, శాంతి సమాధానం ఇవ్వడానికే ఏసు పునరుత్థానం జరిగిందని మత పెద్దలు ప్రబో ధించారు. ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి నగరంలోని ప్రార్థనా మందిరాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తారు. నలభై రోజుల సంతాపదినాల తర్వాత విందు వినోదాలలో క్రైస్తవ సోదరులు పాల్గొననున్నారు. నగరంలోని ప్రతి ప్రాచీనమైన ఎస్‌ఐయూచర్చి, జీసెస్ కంపాషన్ చర్చి, సీఎస్ఐ హెూటీ ట్రినిటి చర్చి, తదితర చోట్ల ఈస్టర్ వేడుకలు జరుపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలతో క్రొవ్వొత్తుల వెలుగులో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పవిత్ర బైబిల్ ఆశీర్వాదం, పవిత్ర జలాల సంప్రోక్షణ, దివ్య ప్రసాద స్వీకరణతో పాటు ఏసు పునరుత్థానుడైన ఘట్టాన్ని నాటకరూపకంగా ప్రదర్శించనున్నారు.

**– కొత్తపల్లి శివయ్య, పుట్టపర్తి ప్రతినిధి**

**జన్మనిచ్చిన తల్లిదండ్రులనూ, విద్య నేర్పిన గురువునూ గౌరవించాలనే ఉత్కృష్టమైన సంప్రదాయాన్ని మన పెద్దలు పాటించి మనకు ప్రబోధించారు. వారి అడుగు జాడల్లో నడవడమే మన కర్తవ్యం. – ఎడిటర్**





శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవానికి విచ్చేయు అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం... మరియు శ్రీ దుర్ముఖినామ తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది', శ్రీరామనవమి, హెూలీ, గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు...
**శ్రీమణికంఠ పత్రిక యాజమాన్యం & ఓడిసి (యం.కొత్తపల్లి)**
**శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ సంకల్పక బృందం**

# వేమన శతకాలు 'ఆణిముత్యాలు'



యోగివేమన పేరు వింటేనే రాష్ట్ర వ్యాప్తంగా పామరజ నాలు సైతం లేచి కూర్చొని ఆయన పద్యాలను శ్రవణానందకరంగా వినిపారవశ్యం పొందుతారు. సాధారణ తెలుగు పదాలను అందమైన ఆటవెలది రూపంలో వినిపించిన వేలాది పద్యాలు నేటికి మననం చేసుకొంటూ మహాకవి యోగివేమనను స్మరణకు తెచ్చుకొంటారు. యోగివేమన జాతి, కుల, భేదాలను అతీతమైన సర్వసమానతా సిద్ధాంతాన్ని ప్రజలలో ప్రచారం చేసిన సంఘసేవకుడిగా రాష్ట్ర ప్రజానీకంలో గుర్తింపుకు నోచుకున్నారు. అన్వేషణలో అందివచ్చిన అనుభవాలను ఆటవెలదులలో అలవోకగా లోకానికి అందించిన మహానుభా వుడు. వేమన పద్యం ఒకటైనా నోటికి రాని తెలుగువారు ఉండరు అంటే అతిశయోక్తిలేదు. చారిత్రిక కథనం ప్రకారం యోగివేమన క్రీ.శ. 1374 సంవత్సరంలో కుమారగిరి వేమారెడ్డి, మల్లమ్మ దంపతులకు మూడవ కుమారుడిగా జన్మించినట్లు తెలుస్తోంది. అనపోతరెడ్డి, రాచవేమారెడ్డిలు ఆయన సోదరులు. వీరు కొండవీటి ప్రాంతాన్ని పరిపాలించేవారు. యోగివేమన పాలనకు దూరంగా ఉంటూ విలాసవం తమైన జీవనాన్ని గడిపి యోగివేమన మహాకవిగా యోగిగా మారడానికి ఆయన వదిన నరసమాంబ కారణం. సర్వసుఖాలను అనుభిస్తూ భోగలాలాసుడిగా జీవనం సాగిస్తున్న యోగివేమన ఒకసారి తల్లికంటే అధికంగా ప్రేమించే తన వదిన ముక్కుకు ఉన్న ముక్కెర కావాలని విశ్వదా అనే వేశ్య కోరింది... వేశ్య కోరిక మేరకు యోగివేమన వదినను ముక్కెర అడగడంతో ఆమె ఆలస్యం చేయకుండా తన ముక్కెరను అందించి, దిగంబరంగా వెనుక వైపు నుండి వంగి ముక్కెరను వేశ్యను అందుకొనాలని ఆదేశించడంతో యోగివేమన తన వదిన కోరికను వేశ్యకు వెల్లడించారట. వేశ్య ఏమాత్రం సిగ్గు పడకుండా తయారై వెనుకకు వంగి ముక్కెరను అందుకొనే భంగిమను చూచిన యోగివేమనలో భోగలాలసత్వం పట్ల విముక్తిని చేసినట్లు చారిత్రక కథనంగా ఉంది. భోగలాలసలకు దూరమైన యోగివేమన దిమ్మరిగా తిరుగుతూ కొండవీడు ప్రాంతంలోని కొండల్లో తిరుగుతూ తపస్సుల్లో మునిగిని ఓ మహామునిని అభిరాముడు అనే విశ్వబ్రాహ్మణుడు ఆరాధించడం గమనిస్తాడు. అవసాన దశలో ఉన్న ఆ మహాముని చివరి దశలో అభిరాముడికి ఉపదేశం చేస్తానని సాయంత్రం తర్వాత తనువు చాలిస్తానని పేర్కొంటాడు. ఈ మాటలు విన్న, యోగి వేమన తన వదిన నరసమాంబ వద్దకు వెళ్లి ఆస్థాన విశ్వబ్రా హ్మణుడైన అభిరామున్ని సాయంత్రం వరకు రాజమందిరం ఆవరణంలోనే ఉంచుకోవాలని అర్థిస్తాడు. భోగలాలసలకు దూరంగా ఉన్న మరిది కోరికను మన్నించి నరసమాంబ అభిరాముడికి ముక్కెరు తయారు చేయాలని ఆదేశిస్తుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు పలు మార్లు ముక్కెర సరిగా లేదంటూ వంకర్లు పెడుతూ కాలయాపన చేస్తుంది. ఈ సమ యాన్ని సద్వినియోగం చేసుకున్న వేమన కొండగుహాలో తపస్సు చేసుకుంటున్న మహామునిని దర్శిస్తాడు. యోగివేమన కనపడడంతో తీవ్ర అసంతృప్తికి గురైన మహాముని అభిరాముడి సుదీర్ఘ సేవల ఫలితం అవసాన దశలో నీకు దారపోస్తున్నారని అతనిని మరువద్దని చెవిలో ఉపదేశం చేసి మహాముని మృతి చెందడంతో తదనంతరం వేమారెడ్డిగా పేరొందిన రాకుమారుడు కాస్తా యోగి వేమనగా తెలుగు ప్రజానీకం నోళ్ళలో నేటికి నానుతున్నాడు. అభిరాముడు విశ్వదలు తన జీవితంలో పెనుమార్పుకు కారణమని భావించిన వేమన తను వ్యక్తీకరించే ప్రతి పద్యంలో ఆఖరున విశ్వదాభిరామ వినురవేమా అంటూ ముగింపు పలుకుతూ తన కృతజ్ఞతను తెలుపుకుంటున్నట్లు చరిత్రకారుల కథనం. ఉపదేశం పొందిన నాటి నుండి వేమనగా ఆయన తనువు చాలించే వరకు 10 వేల పద్యా లకు పైగా చెప్పినట్లు తెలుస్తోంది. నేటికి ఆయన కీర్తిని కొనియాడటానికి కృషి చేసిన ఘనత 18వ శతాబ్దం ప్రాంతంలో రాయలసీమ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భాష తెలియని ఆంగ్లేయ అధికారి సి.పి.బ్రౌన్‌కు దక్కుతుంది. రాయలసీమ ప్రాంతంలో వేమన పద్యాలు సేకరించి ఇచ్చిన వారికి కొన్ని వరహాలు ఇస్తానని ప్రకటించడంతో మన పద్యాలు నేడు ముద్రణా రూపంలో మనం పఠించడానికి కారణంగా పేర్కొనవచ్చు. సి.పి.బ్రౌన్ 1829 సంవత్సరంలో అచ్చువేయించారు. 1839లో 1200 పద్యాలతో రెండవ సారి ముద్రించారు. సంస్కృతం, తమిళం, కన్నడం, ఆంగ్ల భాషలోకి కూడా వేమన పద్యాలు అనువాదానికి నోచు కోవడం విశేషం. వేమన జీవసమాధిలోకి ప్రవేశించే నాటికి వేమనకు 58 సంవత్సరాలు. కాగా యోగివేమన గాండ్ల పెంట మండలం, కటారుపల్లెలో సమాధి అయినట్లు చారిత్రక కథనంగా ఉంది. ప్రతి ఏటా ఉగాది పర్వదినం అనంతరం యోగివేమన బ్రహ్మోత్సవాలను ఆలయం అర్చకులు ఘనంగా నిర్వహిస్తారు.

**తప్పులెన్నువారి తండోపతండంబు**
**లుర్విజనులకెల్ల నుండు తప్పు**
**తప్పులెన్నువారు తమతప్పులెరుగరు**
**విశ్వదాభిరామ వినుర వేమా**

**మాలవానినేల మహిలోన నిందింప**
**ఒడల రక్తమాంస మెకటేగాదే?**
**వానిలోన వెలుగు వాని కులం బేధి?**
**విశ్వదాభిరామ వినురవేమ**

అన్ని అన్నికులాల వారిలోను ప్రవహించే రక్తం ఒకటిగాదా? దేహంలోగల లోపం ప్రకాషించే భగవంతుని అంశకు కులమంటూ ఒకటి ఉన్నదా ? ఈ విధమైన ప్రశ్నలు వేసి వేమన కులాలీతమైన నూతన సమాజాన్ని సృష్టించాలని ప్రయత్నించాడు.

**అల్పబుద్ధివాని కధికారమిచ్చిన**
**దొడ్డవారివెల్ల తొలగగొట్టు**
**చెప్పుతినెడు కుక్కచెరుకుతీపేరుగునా ?**
**విశ్వదాభిరామ వినుర వేమా**

బుద్ధితక్కువ వాడు పదవిలోకి వస్తే మిడిసిపాటుతో చెలరేగి ఉత్తములైన వారిని అవమానించి దూరంగా తరిమివేస్తాడటా అల్పుల స్వభావమే అంత ! వాళ్ళ స్వభావం కుక్క స్వభావం వంటిది. కుక్కకు చెప్పురుచిస్తుంది. కాని చెరుకు రుచించదుకదా!

**పనులవన్నె వేరు పాల్లెల ఒక్కటి**
**పుష్పజాతివేరు పూజ ఒకటి**
**దర్శనంబులారు దైవంబు ఒక్కటే**
**విశ్వదాభిరామ వినుర వేమ**

ఈ పద్యంలో చక్కటి సందేశాన్నందించారు. విగ్రహారాధనను నిరసిస్తూ..

**శిలను ప్రతిమను జేసి చీకటింటను బెట్టి**
**మొక్కవలదు వెర్రి మూడులారా**
**యుల్లమందు బ్రహ్మముండుట దేలియదు**
**విశ్వదాభిరామ వినుర వేమా.**

**జీవిజీవి జంపి జీవిక వేయగా**
**జీవివలన నేమి జిక్కియుండే**
**జీవ హింస కులకు జిక్కునా మోక్షంభు**
**విశ్వదాభిరామ వినుర వేమా.**

నాటి రోజులలో సమాజంలో ప్రజానికం మూఢాచారాలతో ఎదుర్కొన్న వ్యథ లను తనదైన శైలిలో వ్యక్తీకరించిన పద్యరత్నాలు నేటి తరానికి ఆదర్శమేమరి. ఏప్రిల్ 17వ తేది నుండి 20వ తేది వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. ఆదివారం మహాశక్తి పూజ (కుంభంపోయుట), సోమవారం పానకం బండ్ల కార్యక్రమం, మంగళవారం ఉట్ల తిరునాల, అగ్నిసేవ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

– శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు







**స్వాగతం... సుస్వాగతం...**

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవానికి
విచ్చేయు అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం...
శ్రీ దుర్ముఖి నామ తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది',
మరియు 'శ్రీరామనవమి' , గుడ్‌ఫ్రైడే పర్వదిన శుభాకాంక్షలు...

**డా॥ పల్లె రఘునాథరెడ్డి,**
రాష్ట్ర ఐటి, సమాచార మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు



# తెలుగు నేలపైనే "తొలి శివాలయం"

**కొత్త రాతియుగంలో ఇజ్రాయెల్‌లో శైవానికి సంబంధంలేని 'లింగం' బొమ్మ దొరికింది. తరువాత కాలంలో మొహంజోదారో, హరప్పా వంటి చోట్ల రాతి లింగాకారాలు, అమ్మతల్లి మట్టిబొమ్మలు దొరికాయి. భారతదేశంలో తొలి శివాలయం చిత్తూరు జిల్లా గుడిమల్లంలో ఉన్నాయి. వాటి వివరాలు**



సంతాన కారకులైన అమ్మానాన్నలను ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా పిలుచుకొన్నా, తల్లిని అమ్మతల్లిగానూ, తండ్రిని 'లింగ' (పురుషాంగ) రూపంలోనూ ఆరాధించిన ఆధారాలు ప్రపంచవ్యాప్తంగా లభ్యమవుతాయి. తొలినాళ్ళలో ప్రకృతి పురుషులుగా ఆరాధింపబడ్డ వీరే తర్వాతి కాలంలో మన దేశంలో శివపార్వతులుగా పూజలందుకుంటున్నారు.

పురావస్తు ఆధారాలను పరిశీలిస్తే, ఉత్తర ఇజ్రాయెల్‌లోని ఫర్హాహెూరేష్ అనే ప్రాంతంలో ఇంకా మట్టితో పాత్రలు తయారుచేసు కోవటం తెలియని తొలి కొత్తరాతి యుగపు (క్రీ.శ. 6500) రోజుల్లోనే 'లింగం' బొమ్మ దొరికింది. శైవానికి సంబంధంలేని ఈ 'లింగం' సంతానకారక చిహ్నంగా తయారుచేయబడ్డది. అటు తరువాత మొహంజోదారో, హరప్పా, ధోలవీరా వద్ద దొరికిన రాతిలింగాకారాలు, అమ్మతల్లి మట్టిబొమ్మలు ఈ పూజా విధానానికి కొనసాగింపే. ఏ కారణం చేతనో ఈ సంప్రదాయం ఆగిపోయి, మళ్ళీ తొలిచారిత్రక మలియుగంలో 'శివలింగం' రూపంలో ప్రత్యక్షమైంది. దానికి తొలి రుజువు గుడిమల్లం ఆలయం. చిత్తూరు జిల్లా రేణిగుంటకు సమీపంలో వున్న గుడిమల్లంలో ఉందీ ఆలయం. క్రీ.పూ. 2వ శతాబ్ధిలోనే అక్కడ శివలింగాన్ని ప్రతిష్టించినట్లు ఆధారాలున్నాయి. దీన్ని పరశురామేశ్వరాలయం అని పిలుస్తారు. మన దేశపు మొట్టమొదటి శివాలయం ఇదే.

1973-74లో భారత పురావస్తు సర్వేక్షణ (ఏఎస్ఐ) సంస్థకు చెందిన ఇంగువ కార్తికేయశర్మ, డి. హనుమంతరావులు గుడిమల్లం శివలింగం దగ్గర జరిపిన తవ్వకాల్లో అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగుచూశాయి. గర్భాలయం, అర్ధమంటం, మహామంటపాలతో నున్న ఈ ఆలయమంతా, చారిత్రక తొలి యుగానికి చెందిన ఒక దిబ్బపై నిర్మించబడింది. ఐదడుగుల ఎత్తు, ఒక అడుగు మందంతో ఉన్న శివలింగ మూలం చదరంగాఉండి, రెండు గుండ్రటి రాళ్ళ నడుమ బిగించబడింది. ఈ యోని పీఠం చుట్టూ 1.35 మీటర్ల చదరపు రాతి కంచె ఉంది. ఒక్కోవైపు మూడు చోట్ల నిలువురాళ్ళను పునాది రాళ్ళలో గాడికొట్టి బిగించిన ఆధారాలు లభించాయి. చిన్నదే అయినా, ఈ రాతి కంచె బౌద్ధ స్థూపం చుట్టూ కట్టే రాతి కంచెను తలపిస్తుంది. మొత్తంగా చూస్తే అమరావతి, మధుర శిల్పకళ విలసిల్లిన తొలినాళ్ళ నాటిదని చరిత్రకారుల అభిప్రాయం. శివలింగం, మొదట్లో ఆరుబయటే, ఏమాత్రం కప్పు లేకుండానే ప్రతిష్టించారని కార్తికేయశర్మ తెలియజేశారు.

ముదురు గోధుమరంగు రాతిలో చెక్కబడిన ఈ ఐదడుగుల శివలింగం అనేక ప్రత్యేకతలతో ఉంటుంది. పూర్తికి పైకి లేచినట్లున్న పురుషాంగం ఆకారంలో ఉండే ఈ శివలింగం వెనుక భాగాన శివుని బొమ్మ చెక్కబడి ఉంటుంది. మరుగుజ్జు అపస్మారునిపై నిలబడినట్లుండే శివుడి కుడిచేతిలో ఒక మేకపిల్ల, ఎడమచేతిలో ఒక చిన్న కుండ (గురిగె) ఉంటాయి. పరశు (గండ్రగొడ్డలి) ను కూడా ధరించి ఉంటాడు. తలపై వెంట్రుకలు, జటాభారం రీతిలో అలంకరించబడి ఉంటాయి.

అటు తరువాత, అంటే క్రీ.శ. 1వ శతాబ్ధిలో ఈ లింగం చుట్టూ, ఇటుకరాళ్ళతో గజపృష్టాకారం (ఏనుగు వెనుకభాగాన్ని పోలిన)లో ఒక ఆలయాన్ని నిర్మించారని, తవ్వకాల్లో బయల్పడిన 12 వరుసల శాతవాహన కాలం నాటి ఇటుక రాతి గోడ అందుకు సాక్ష్యమనీ కార్తికేయ శర్మ తెలిపారు. క్రీ.శ. 3వ శతాబ్ధం వరకూ ఇటుక రాతి ఆలయంగానే ఉన్న ఈ ఆలయం క్రీ.శ. 9-18 శతాబ్దాల మధ్య నిర్మాణపరంగా అనేక మార్పులను, రాజాదరణను చవిచూచింది. క్రమంగా, ఇటుకరాతి పునాదులపైన రాతి గోడలలో ఆలయాన్ని నిర్మించారు. అర్థమంటప మహామంపాలను జత చేసి చుట్టూ ప్రకారం, ప్రవేశద్వారం పైన గోపురం కూడా నిర్మించారు. ఆలయం చుట్టూ చిన్న చిన్న ఆలయాలు కూడా నిర్మించబడినాయి. పల్లవుల కాలం నుంచి విజయనగర అనంతరకాలం దాకా ఈ ఆలయానికి అనేక కానుకలందినట్లు పరశురామేశ్వరాలయ శాసనాలు చెబుతున్నాయి. అదే కాలానికి చెందిన ఇతర శివాలయాలు కూడా కొన్ని మన ప్రాంతంలో లభ్యమయ్యాయి.

తెలంగాణాలోని మహబూబ్‌నగర్ జిల్లా బీచుపల్లి బ్రిడ్జి దగ్గరున్న రంగాపూర్ వద్ద క్రీ.శ. 1వ శతాబ్ధం నాటి ఇటుకరాతి శివాలయ పునాదులు బయల్పడ్డాయి. అలాగే గుంటూరు జిల్లా చేజర్ల లోనూ, కర్నూలు జిల్లా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దగ్గరున్న (తెలుగుగంగ కాలువ ఇక్కడ నుంచి ప్రారంభమవుతుంది) చాచోలు లోనూ, వీరాపురంలోనూ శాతవాహన కాలం నాటి శివాలయాలు వెలుగుచూశాయి. అటు తరువాత ఇక్ష్వాకుల కాలానికి (క్రీ.శ. 3వ శతాబ్ధి) శైవం ఊపందుకొన్నట్లు శ్రీపర్వత విజయపురి నుంచి పాలించిన చివరి ఇక్ష్వాకు రాజైన రెండో ఛాంతమూలుడు నాగార్జునకొండలో నిర్మించిన కార్తికేయ, పుష్పభద్ర, నొదగీశ్వర దేవాలయాలు నిరూపిస్తున్నాయి.

**సేకరణ : శ్రీకాంత్ కోదూరు, సహసంపాదకులు**

# వైభవంగా కదిరి అయ్యప్ప సన్నిధిలో 39వ మండల మహోత్సవము



అనంతపురం జిల్లా కదిరి పట్టణం శివాలయం వెనుక అయ్యప్పనగర్‌లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి సన్నధి 38వ వార్షిక మహోత్సవములను శ్రీ అయ్యప్పస్వామి సన్నిధానం కమిటీ గౌరవ అథిదులు అధ్యక్ష్య, కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ శంకరయ్య, సుబ్బరాజుగుప్త, కె.వి.రమణ, కార్యవర్గ సభ్యులవారు అత్యంత భక్తి శ్రద్ధలతో బృహత్తర పూజా కార్యక్రమాలను 2015 డిసెంబర్ (11-12-2015) నుండి 12-12-2015 వరకు కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు. 11న గణపతి హెూమం, సుబ్రహ్మణ్య స్వామి అర్చనలు నిర్వహించి మొట్టమొదట మాలధరించిన కన్నెస్వాము లకు వరిధాన్యాలతో కొబ్బరి బంభంకు పూజారి తులసిస్వామి పూజలు నిర్వహించారు. 12న 18 మార్లు మాలధరించిన గురుస్వాము లకు గురుపూజోత్సవం నిర్వహించిన అనంతరం అయ్యప్పస్వామి ఉత్సవ పంచలోహ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై పురవీధుల గుండా ఊరేగించి మండల పూజా కార్యక్రమంలో అశేషంగా భక్తజనులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శనం చేసుకోగా జయస్వామి మాలధారులు అగ్నిగుండ ప్రవేశం, మహామంగళహ్వారతి పూజలతో మండల పూజలు నిర్వహించారు. కమిటీ కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులు, తాయి సుదర్శన్, పచ్చిపులుసు సురేంద్రబాబు, జొన్నా నాగరాజు, బండ్రేవు రఘునాథరెడ్డి, పి.వి. ప్రసాద్, సంగా క్రిష్ణ, పిడుగు రవీంద్రబాబు, రామలింగే శ్వరరావు కటికెల రమేష్‌బాబు, తలుపుల గంగాధర్, కె. నాగేంద్ర ప్రసాద్, యస్.వి. ప్రసాద్, సోమ్లానాయక్, వాసు, పి.విష్ణు, యం. క్రిష్ణయ్య, మిట్టా రాఘవేంద్రగుప్త పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, సేవకులు రామాకోటి, అప్పల్ల, ఆవులశిన గురుస్వాములు పాల్గొన్నారు.

## ఓడిసి యం.కొత్తపల్లి అయ్యప్ప ఆలయంలో ఘనంగా పూజలు

మండల కేంద్ర సమపీంలోని ఎం.కొత్తపల్లి వద్దనున్న అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ సంకల్ప కులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శబరిమలలో దివ్యజ్యోతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం ఆలయంలో అయ్యప్ప స్వామికి వివిధ రకాల పూజలతో పాటు నైవేద్యం, అర్చనలు, కర్పూర హారతి, సహస్రనామాల పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అఖండ జ్యోతిని వెలిగించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పురుషోత్తమరెడ్డి, గంగులప్ప, గురుస్వామి లక్ష్మినర్సు, గోపీనాథ్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ సభ్యుడు టైలర్ నిజాం, బేకరి రాజు, రంగప్ప, రామక్రిష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి భక్తాదులు పాల్గొన్నారు. అలాగే 2015, డిసెంబరు 25న ద్వితీయ అయ్యప్పస్వామి పంచలోహ ఉత్సవ విగ్రహ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కదిరి గురుస్వాములు అప్పల్ల, రామకోటి, బ్రాహ్మణపల్లి లక్ష్మినారాయణ, సిద్దారెడ్డి పాల్గొన్నారు.




శుభాకాంక్షలు...
మండల ప్రజానికానికి, నాయకులకు,
కార్యకర్తలకు, అభిమానులకు
శ్రీ దుర్ముఖినామ తెలుగు నూతన సంవత్సరాది
'ఉగాది', మరియు 'శ్రీరామనవమి'
శుభాకాంక్షలు...


లక్కినేని రామానాయుడు
టిడిపి మండల కన్వీనర్, ఓడిచెరువు,
సెల్: 9441616560



శుభాకాంక్షలు...
మండల ప్రజానికానికి, నాయకులకు,
కార్యకర్తలకు, అభిమానులకు శ్రీ దుర్ముఖినామ
తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది',
మరియు 'శ్రీరామనవమి' శుభాకాంక్షలు...
మరియు
శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి
బ్రహ్మోత్సవాలకు విచ్చేయు అశేష భక్తాదులకు
స్వాగతం... సుస్వాగతం...


సిద్దాచలపతినాయుడు
టిడిపి సీనియర్ లీడర్, Cell: 9490445511

Editor, Printed & Owned by : Pacharla Anjaneyulu Naidu, Harithasri Jayamanikanta Printers, D.No.1-54 Thummalakuntlapalli (Vi.&Po), O.D.Cheruvu Mandal, Anantapuramu Dist. A.P., Anantapur Dist. - 515 561, A.P., Editor : Pacharla Anjaneyulu Naidu , Cell: 9908342433, 9885578756
email: sreemanikanta.haritha@gmail.com

# వేపతో వేయి లాభాలు

**మిట్ట మధ్యాహ్నం సమయంలో మనం ఎండలో నడిచి వెళ్తున్నప్పుడు దారిలో ఏదయినా చెట్టు కనిపిస్తే వెంటనే దాని నీడన సేదదీరుతాం! అది వేప చెట్టయితే మనకు ఆ హాయే వేరు. వేపచెట్టు క్రింద చల్లదనం ఎయిర్ కండీషనర్లను తలపిస్తుంది.**

**అంతేకాదు వేపచెట్టు నుండి వీచేగాలి ఆరోగ్యానికి ఎంతో మంచిది. వేపచెట్టుకు పుట్టిల్లు భారతదేశం. దీని శాస్త్రీయ నామం అజాడిరక్తా ఇండికా.**

మనం వినియోగించుకోవాలేగాని వ్యవసాయంలో ఇది మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే దీనిని 'రైతు మిత్రుని'గా పేర్కొనవచ్చు. రాత్రివేళలో కూడా ప్రాణవాయువును విడుదలచేసే శక్తి దీనికి వుంది. సేంద్రీయ వ్యవసాయంలో వేప ఎలా ఉపయోగపడుతుందో మనం తెలుసుకుందాం.

పంటకు ఎరువుగా ఉపయోగపడడంతో పాటు, సస్య రక్షణలో కూడా వేప సమర్థవంతంగా పనిచేస్తుంది.

**వేప పండిని ఎరువుగా ఉపయోగించు - అధిక దిగుబడిని సాధించు**

వేపపిండి పంటలకు ఎరువుగా ఉపయోగపడుతుంది. వేపగింజలను గానుగ ఆడించగా వచ్చిన పిండిని పంటలకు సేంద్రీయ ఎరువుగా వేయవచ్చు. ఇలా వేయడం వల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గడమే కాకుండా భూభౌతిక, రసాయనిక స్థితి కూడా మెరుగవుతుంది.

వేపతో సస్యరణ – చీడపీడల నిర్మూలన

సస్యరోణలో భాగంగా వేపను అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. అవి 1. వేపగింజల ద్రావణం, 2. వేపనూనె, 3. వేపాకు కషాయం, 4. వేపపిండి, 5. నీమాస్త్రం.

**వేపగింజల ద్రావణం :**

మనం వేపగింజల ద్రావణాన్ని ఎలా తయారుచేయాలో తెలుసుకుందాం.

**తయారు చేసే విధానం :** ముందుగా మనం వేపగింజలను సేకరించి నీడలో ఆరబెట్టాలి. తరువాత నీళ్ళలో నానబెట్టాలి. ఎకరాకు 5 కిలోల తొక్కతీసిన వేపపప్పు మెత్తగా రుబ్బాలి. రుబ్బగా వచ్చిన ముద్దను మూటగా కట్టి ఆ మూటను ఒక పాత్రలో వుంచి 10–12 గంటలు నీటిలో నానబెట్టాలి. నీటిలో మూటను ముంచి పట్టుకొని 15–20 నిమిషాలు పాటు పిండాలి. ఇప్పుడు వేపగింజల ద్రావణం తయారైంది.

**ఉపయోగించే విధానం :** ఈ ద్రావణాన్ని గుడ్డలో వడపోసి దానికి 100 గ్రాముల సబ్బుపొడినిగానీ, కుంకుడు రసాన్ని గానీ కలపాలి. దీనిని 100 లీటర్ల నీటిలో కలిపి ఎకరం పొలంలో పిచికారీ చేయాలి.

**ఫలితం :** ఇది ప్రత్తి, కంది, శనగ పంటలను ఆశించే పురుగుల గ్రుడ్లను, మొదటి దశ లార్వాలను నివారిస్తుంది. వరి, కంది, పెసర, మినుము పంటలను నాటిన 25–3 రోజులలో దీనిని పిచికారీ చేయడం వల్ల వరిలో కాండం తొలుచు పురుగును నిర్మూలిస్తుంది. ఆకు ముడత తెగులును నివారిస్తుంది. అంతేకాదు పెసర, మినుము, కంది పంటలలో కాయతొలుచు పురుగు గ్రుడ్లను పెట్టకుండా అరికడుతుంది. రెక్కల పురుగు 4 దశల మీద ఇది అస్త్రంలా పనిచేసి వాటిని అరికడుతుంది.

**వేప నూనె :**

నీడలో ఆరబెట్టిన వేపగింజలను గానుగలో ఆడించడం ద్వారా మనం వేపనూనె పొందగలం.

**ఉపయోగించే విధానం :** వేపనూనె నీటిలో కరగదు. కనుక మొదటి 10 లీటర్ల నీటిలో 250 గ్రాముల సబ్బుపొడిని కలపాలి. దానికి 1 లీటరు వేప నూనెను కలపాలి. దీనికి 100 లీటర్ల నీటిని కలపగా ఏర్పడిన మొత్తం ద్రావణాన్ని ఒక ఎకరా పంటపై పిచికారీ చేయాలి.

**వేపపిండి :**

వేప గింజలను గానుగ ఆడించగా మిగిలిన పదార్థాన్ని వేపపిండి అంటారు.

**ఉపయోగించే విధానం :** వేపపండిని ఎకరాకు 1 నుండి 2 క్వింటాళ్ళ వరకు వేయాలి. దీనిని దుక్కిదున్నే సమయంలో వేసి బాగా పొలాన్ని కలియ దున్నాలి. నారుమడి తయారీలో కూడా వేపపిండి వేయాలి.

**ఫలితం :** వేరుశెనగ, మిరప, వంగ, టమోటో పంటలను ఆశించే వేరు పురుగులు, నులి పురుగులు నివారించబడి దిగుబడి పెరుగు తుంది.

**వేపాకు కషాయం :**

**తయారుచేసే విధానం :** 5 కిలోల వేపాకును తీసుకొని 10 లీటర్ల నీటిలో అరగంట సేపు ఉడకపెట్టాలి. ఉడుకుతున్న సమయంలో ద్రావణాన్ని మధ్య మధ్యలో కలుపుతూ వుండాలి. ఈ కషాయాన్ని బాగా చల్లార్చి పలుచని గుడ్డలో వడపోయాలి. ఇలా తయారైన ద్రావణాన్ని వేపాకు కషాయం అంటారు.

**ఉపయోగించే విధానం :** మనం తయారు చేసిన ఈ కషాయానికి 100 గ్రాముల సబ్బుపొడిని కలిపి 100 లీటర్ల నీటిని కలిపి సాయంత్రం వేళ ఎకరా పంటపై పిచికారీ చేయాలి.

**ఫలితం :** దీని వల్ల వరి, వేరుశెనగ, ఇతర పంటల్లో ఆకు మచ్చ తెగులును నిరోధించవచ్చు. వరిలో గింజ వల్ల బారడాన్ని నివారించవచ్చు.

**నీమాస్త్రం :**

**తయారుచేసే విధానం :** 10 కిలోల వేపాకును మెత్తగా రుబ్బి దానిని 200 లీటర్ల నీటిలో కలపాలి. దానికి 10 లీటర్ల గోమూత్రాన్ని కలపాలి. ఇందులో 2 కిలోల ఆవు పేడను కర్రతో బాగా కలపాలి. దీనిని 48 గంటల వరకు మూసి వుంచాలి. ఈ సమయంలో ప్రతి రోజూ మూడు పూటలా దీనిని కలుపుతూ వుండాలి. ఆ తరువాత దీనిని పలుచని గుడ్డలో వడపోయాలి. ఇలా తయారయిన ఈ ద్రావ ణాన్నే నీమాస్త్రం అంటారు. దీనిని యథాతథంగా పంటపై చల్లు కోవాలి.

**ఫలితం :** నీమాస్త్రంతో వివిధ పంటలను నాశనం చేసి, రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చు. వేపను ఉపయోగిం చుకునే ఓర్పు ఉండాలే గానీ రైతుకు ఇది ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది. వేపాకులను ఉపయోగించి బ్రహ్మాస్త్రం, అగ్ని అస్త్రాలను కూడా తయారుచేసి పంటలలో సస్యరక్షణ చేయవచ్చు. ఇదంతా వింటే 'వేపతో వేయి లాభాలు' అనిపించడం లేదూ ! ఈ రోజే మన ఇంటి ఆవరణలోనూ, ఖాళీ ప్రదేశాలలో వేపచెట్లను నాటుదాం. అంతేకాదు, వేపవల్ల కలుగుతున్న ప్రయోజనాలను అందరికీ వివరిద్దాం.

# అభివృద్ధి దిశగా పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయం

మణికంఠ : జాతీయ రహదారికి కూతవేటు దూరంలో పచ్చని చెట్లు, అందమైన ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయం నెలకొని ఉంది. ఆలయం దశాబ్ధాలుగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఆలయ అభివృద్ధి కమిటీ, అన్నదాన కమిటీ పేర్లతో పడుచూరి రామనాథ్ గుప్త, నరేష్‌గుప్త, వనం గంగిరెడ్డి, రామాంజనేయులు, పత్రవాండ్లపల్లి ఆంజనేయులు, ఆదినారాయణ తదితరుల కృషి కారణంగా దాతల సహకారంతో రూ. 30 లక్షల వ్యయంతో మహామండప నిర్మాణం పూర్తియై అభివృద్ధి దిశగా పయనించడం భక్తుల ప్రశంసలకు నోచుకొంటుంది. కదిరి ప్రాంతంలో ప్రసిద్ధి గాంచిన ఈ ఆలయాన్ని వేల సంఖ్యలో భక్తులు శ్రావణ మాస సందర్భంగా సందర్శిస్తుంటారు. ఈ ఆలయాన్ని సందర్శించి తమ మనస్సులో కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. 15వ శతాబ్ధానికి చెందిన ఈ ఆలయం రాయల పాలననాటి నుండి సామంత రాజుల చేతుల మీదుగా ప్రతిష్టింపబడిందని పూర్వీకుల కథనం. స్థల పురాణం మేరకు కరువు కాటకాలు సంభవించి పెనుకొండ సంస్థాన ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడడంతో పాలకులు తమ పశుసంపదను నల్లచెరువుకు తరలించినట్లు పేర్కొంటారు. ప్రస్తుత పాలపాటిదిన్నె ఆలయ ప్రాంతంలో పశువిడిది ఏర్పాటు చేసుకొని పశువులను పోషించుకొన్నారు. ఆ కారణంగా ఉన్నట్లుండి ఓ ప్రాత:కాలంలో ఆవుల పొదుగు నుంచి పాలు ధారగా రావడం గమనించిన పశుపాలకులు ఆశ్చర్య చికుతులైనట్లు పూర్వీకుల కథనం. ధారగా పారిన పాలు సమీపంలోని దిన్నెను తాకినట్లు కూడా కథనంగా పేర్కొంటారు. పాలు పారిన దిన్నెగా పేరుగాంచింది. అప్పటి పాలకులు ఈ ప్రాంతం పవిత్రమైనదిగా భావించి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ చేయించి ఆలయాన్ని నిర్మించినట్లు పేర్కొంటున్నారు. నాటి నుండి నేటి వరకు కదిరి ప్రాంతంతో సహా వివిధ ప్రాంతాల భక్తులు ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించుకొని తమ కోర్కెలు తీర్చుకుంటున్నారు. పాలపాటిదిన్నె ఆలయాన్ని భక్తులు సందర్శించి మనస్సులో తమ కోర్కెలను పేర్కొంటూ విగ్రహం ముందు నిలబడితే కుడివైపు పువ్వులు రాలితే తమ కోర్కెలు తీరుతాయని, ఎడమవైపు పూలు రాలితో ఆ కోరిక నెరవేరదని నమ్మకాన్ని భక్తులు వ్యక్తపరుస్తున్నారు. నల్లచెరువు మండలం కుంట్లపల్లి వాండ్లపల్లి సమీపంలో ఉన్న పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయం ఇప్పటికి అనుకొన్న స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని అసంతృప్తిని భక్తజనం వ్యక్తపరుస్తుంటారు. ఆలయాన్ని సందర్శించే మహిళా భక్తులు స్నానమాచరించడానికి సైతం సరైన వసతులు లేవనే అసంతృప్తిని వ్యక్తం చేస్తుంటారు. శ్రావణ మాస సందర్భంగా ఆలయ కమిటీ పేరుతో కనిపించే పాలకగనం అనంతర కాలంలో ఎప్పుడు ఆలయ అభివృద్ధి పట్ల మొక్కు చూపిన సందర్భాలు అరుదనే అభిప్రాయం ఉంది. ఈ ఆలయానికి 10 ఎకరాలకు పైగా మాన్యపు భూమి సైతం ఉందని ఆ ప్రాంత వాసులు పేర్కొంటున్నారు. అనంతపుం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన అప్పటి జిల్లా కలెక్టర్ సోమేష్‌కుమార్ ఈ ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి అభివృద్ధి చేయాలనే ఆలోచనను ఈ ఆలయాన్ని సందర్శించిన సందర్భంలో పేర్కొన్నాడు. 8 ఎకరాల స్థలంలో పార్కును ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతానని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన బదిలీతో ఈ ఆలయ అభివృద్ధి కలగానే మిగిలింది. వేలాది మంది భక్తజనం సందర్శించే ఈ ఆలయ అభివృద్ధి కోసం పర్యాటక శాఖ కృషి చేయాలని భక్తులు కోరుతున్నారు. భక్తులు అధిక సందర్భనతో అసౌకర్యాలను చూపి భక్తజనమే కొన్ని సత్రాలను నిర్మించారు. ప్రభుత్వం తాగునీటి సౌకర్యం, రహదారి సౌకర్యం కల్పించింది. భక్తుల సౌకర్యార్థం శ్రావణ మాసంలో ఆర్టీసి వారు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తోంది. పాత సత్రాలను తొలగించి మహా మండప నిర్మాణాన్ని పూర్తి చేసిన ఆలయ అభివృద్ధికమిటీ సభ్యులు దాతల సహకారంతో ప్రభుత్వ పర్యాటక శాఖ సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలనే ఆలోచనతో ఉన్నట్లు అభివృద్ధి, అన్నదాన కమిటీల సభ్యులు పేర్కొంటున్నారు.